


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 72 | గురువారం 30 - 10 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 72 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 30 THURSDAY OCTOBER 2025 PAGES : 8 Rs :2-00


# ఏపీలో మొంథా తుపాను బీభత్సం...



- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం: గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసమైనట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

అమరావతి: మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

**జిల్లాల్లో తీవ్ర నష్టం :** ఈ తుపాను కారణంగా కోస్తా జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 20 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. బాపట్ల జిల్లాలో ఓ పుణ్యక్షేత్రం వద్ద వరద నీటిలో చిక్కుకున్న 20 మందిని పోలీసులు సురక్షితంగా కాపాడారు. పల్నాడు జిల్లా తిమ్మాపురం వద్ద కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి పైకి వరద నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడటంతో శ్రీశైలం ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టులోని రెండు టన్నెళ్లలోకి వరద నీరు చేరడంతో, అక్కడ పనిచేస్తున్న 200 మంది సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. నంద్యాల జిల్లాలో కుందూ నది, మద్దిలేరు, చామ కాల్వ వాగులు పొంగిపొర్లుతున్నాయి.

**ప్రభుత్వ సహాయక చర్యలు, సీఎం పర్యటన**

ముఖ్యమంత్రి చంద్రబాబు కోనసీమ జిల్లాలోని ఉడెలరేవులో పర్యటించి, తుపాను నష్టాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అంతకుముందు మంత్రులు, జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, సహాయక చర్యలపై కీలక సూచనలు చేశారు. గత నాలుగు, ఐదు రోజులుగా సమర్థంగా చర్యలు తీసుకోవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికి ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. ఒక కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ సభ్యులుంటే గరిష్టంగా రూ. 3,000 అందిస్తారు. మొత్తం 75,000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వీరితో పాటు మత్స్యకారుల కుటుంబాలకు 25 కిలోల బియ్యం (చేనేత, మత్స్యకారులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెరను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## 'మొంథా' తుపానుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష..

- అధికారులకు కీలక ఆదేశాలు
- నదుల ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయాలన్న పవన్
- వర్షాల తర్వాత పారిశుద్ధ్యం, తాగునీటిపై దృష్టి పెట్టాలని ఆదేశాలు



అమరావతి: మొంథా తుపాను ఏపీని వణికిస్తోంది. తుపాను తీరం దాటినప్పటికీ, దాని ప్రభావంతో పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను పరిస్థితులపై పవన్ తన కార్యాలయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పేషీ అధికారులు మాట్లాడారు. ఈదురు గాలులు, కుండపోత వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనేక ప్రాంతాల్లో చెట్లు కూలిపోయి విద్యుత్ తీగలపై పడటం, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలను సురక్షిత ప్రాంతాల్లోనే ఉంచాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారిని ఈ రోజు కూడా అక్కడే ఉంచి, వారికి ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నదితో పాటు పలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ఆయా ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని పవన్ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని, ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

- మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం
- పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం
- ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000
- ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత
- విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా తుపాను





అమరావతి: మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ. 1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ. 3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ. 3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడు తుందని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

## బీహార్ ముఖ్యమంత్రి పదవి.. కీలక వ్యాఖ్యలు చేసిన అమిత్ షా



న్యూఢిల్లీ : బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు. బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.

## మెలిసా హరికేన్.. వణుకుతున్న కరీబియన్ దీవులు



న్యూఢిల్లీ కరీబియన్ దీవులను 'మెలిసా' హరికేన్ అతలాకుతలం చేస్తోంది. కేటగిరీ 5 హరికేన్ గా మారిన మెలిసా పలు దేశాలపై పెను విధ్వంసం సృష్టిస్తోంది. గంటకు 295 కిలోమీటర్ల భయానక వేగంతో వీస్తున్న ప్రచండ గాలులకు కరీబియన్ దేశాలు వణికిపోతున్నాయి. ఇప్పటికే జమైకాను దాటిన ఈ హరికేన్, క్యూబాలోని రెండో అతిపెద్ద నగరమైన శాంటియాగో డి క్యూబా వైపు దూసుకెళుతోంది. హరికేన్ తీవ్రతకు అనేక ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకూలాయి. వేలాది ఇళ్ల పైకప్పులు గాలిలో ఎగిరిపోయాయి. ఈ విలయానికి ఇప్పటివరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో జమైకా, హైతీ దేశాలకు చెందిన వారు చెరో ముగ్గురు ఉండగా, డొమినికన్ రిపబ్లిక్‌లో ఒకరు మరణించారు. జమైకాలోని బ్లాక్ నది పరివాహక ప్రాంతంలో మూడు కుటుంబాలు తమ ఇళ్లలోనే చిక్కుకుపోయినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. వరద ప్రవాహం కారణంగా సహాయక సిబ్బంది వారిని చేరుకోలేకపోతున్నారని తెలిపాయి. ప్రమాద తీవ్రతను గుర్తించిన అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. హరికేన్ ప్రభావిత ప్రాంతాల నుంచి దాదాపు 15 వేల మందిని ఖాళీ చేయించి తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. మెలిసా హరికేన్‌ను అత్యంత ప్రమాదకరమైన కేటగిరీ 5గా ప్రకటించడంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు

## ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్‌కు లంచం.. ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్




అమరావతి: నగరంలో ఓ అవినీతి అధికారి... అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసేందుకు రూ. 6,000 లంచం తీసుకుంటుండగా విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట్‌లోని సహాయక ఇంజనీర్ (ఆపరేషన్స్) కార్యాలయంలో ప్రభు లాల్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఒక ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌కు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, కొత్త మీటర్లు ఏర్పాటు చేశారు. వీటికి సర్వీస్ నంబర్లు కేటాయించేందుకు ప్రభు లాల్, ఫిర్యాదుదారుడి నుంచి రూ. 6,000 లంచంగా డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు, బుధవారం ఫిర్యాదుదారుడి నుంచి ప్రభు లాల్ లంచం డబ్బులు తీసుకుంటుండగా, ముందుగా వేసిన పథకం ప్రకారం అధికారులు అతడిని పట్టుకున్నారు. రసాయన పరీక్షల్లో అతని చేతులు గులాబీ రంగులోకి మారడంతో లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. లంచం డబ్బును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. వాట్సాప్ (9440446106) లేదా ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# తుఫాను కొంతమేర ఆస్తి నష్టం జరిగిన ఎక్కడ ప్రాణనష్టం జరగలేదు



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 29 : బాపట్ల,తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవ డానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం బాపట్ల నియోజకవర్గంలో తుఫాను వల్ల దెబ్బతిన్న వరి, మిర్చి పొలాలను రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కోలుసు పార్థసారథి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావాన్ని 36 గంటలముందు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్.టి.జి.ఎస్ ద్వారా నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో పర్యవేక్షించారని ఆయన చెప్పారు. తుఫాను కొంతమేర ప్రజలను నష్టపరిచి నప్పటికీ ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదని మంత్రి చెప్పారు. తుఫాను తీవ్రత తగ్గిపోయిందని నష్టపోయిన రైతుల పంట వివరాల అంచనాలు తయారు చేయవలసిందిగా వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల పడిపోయిన విద్యుత్ స్తంభాలను ఈరోజు సాయంత్రంలోగా వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పంటలు ఉద్యాన పంటల రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపారం పరిహారం అందించ డానికి చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భం గా చెప్పారు. తుఫాను వల్ల దెబ్బ తిన్న గృహాల యజమాను లకు నష్ట పరిహారం అందించాలని ఆయన చెప్పారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల నష్టాలను అంచనా వేయడానికి అధికార బృందాలను పంపిస్తామని ఆయన చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న వ్యవసాయ ఉద్యానవన రైతుల వివరాలను తయారు చేయాలని ఆయన చెప్పారు. అడివి పల్లిపాలెం గ్రామంలో మత్స్యకారులకు అవసరమైన గృహ నిర్మాణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే సొంత స్థలాలు కలిగిన మత్స్యకారులకు వెంటనే గృహాలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నివాస స్థలాలు లేని మత్స్యకారులకు భూముల సర్వే చేపట్టి నివాస స్థల పట్టాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. పట్టాలు మంజూరు చేసిన తర్వాత మత్స్యకారులకు పి.ఎం.ఏ.వై 2.0 పథకం క్రింద గృహాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అడవిపల్లెపాలెంగ్రామంలో ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్





మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తుఫాన్ వల్ల ప్రజలకు జరిగిన విద్యుత్ అంతరా యాన్ని సాయంత్రం లోగా పునరుద్ధరణ చేస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో తుఫాను వల్ల 100 విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయాని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామ న్నారు. అద్దంకి గుండ్లకమ్మ నదిలో నీటిని విడుదల చేయడానికి ముగ్గురు సిబ్బంది ప్రాజెక్టు వద్దకు వెళ్లారని ప్రమాదవ శాత్తు గేట్లలో ఇరుక్కుపోయారని ఆయన చెప్పారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ముగ్గురు సిబ్బందిని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ల నుండి వారిని బయటికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని మంత్రి చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలోని పాండురంగాపురం, అడవిపల్లెపాలెం గ్రామంలో మంత్రులు రైతులతో మాట్లాడారు. పంటలు నష్టపోయిన వరి మరియు మిర్చి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల తాసిల్దార్ సలీమా

## తుఫానుని లెక్కచేయకుండా ఆగని పోలీస్ సహాయ చర్యలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 29 : బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ నిరంతర పర్యవేక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా తుఫాను సైతం లెక్కచేయకుండా రాత్రి సమయంలో ఎక్కడైనా చెట్లు పడిపోయి విద్యుత్ తీగల తెగినా, రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఆటంకం జరిగినా, ఏదైనా వాహనాలు ఇరుక్కుపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగినా తక్షణమే స్పందిస్తున్న సిబ్బంది 10 నుండి 20 నిమిషాల లోపు సమస్యను పరిష్కరించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిరోధించగలుగుతున్నారు

## రహదారులపై నీళ్లు నిలవకుండా పకడ్బందీ చర్యలు

- లోతట్టు ప్రాంతాల్లోనూ వాన నీరు నిలిచిపోకుండా ఏర్పాట్లు
- క్రియాశీలంగా పనిచేసిన ప్రత్యేక బృందాలు
- వాన నీటి పంపుహౌజ్‌ను పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ,అక్టోబర్ 29 : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ బుధవారం విజయవాడ లోబ్రిడ్జ్ ప్రాంతంలోని వాననీటి పంపు హౌజ్‌ను పరిశీలించారు. ఈ పంపు హౌజ్ పనితీరును మునిసిపల్ ఇంజనీర్లు మంత్రికి వివరించారు. పంపుహౌజ్‌లో ఎనిమిది మోటార్ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా



%–%మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు మోటార్లతో తోడిసినట్లు వెల్లడించారు. ప్రయాణికులు, ప్రజలకు ఇబ్బందిలేకుండా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం మార్గదర్శనంలోని ప్రత్యేక బృందాలు ఈ విషయంలో కీలకపాత్ర పోషించాయన్నారు. నీరు నిలిచిపోతే అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలే అవకాశముందని.. అందువల్ల ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## వరద నీటిలో కొట్టుకుపోతున్న ఇద్దరు ప్రాణాలు కాపాడిన పోలీసులు

### ఇద్దరి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ బీ. ఉమా మహేశ్వర



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 29 : వరద నీటిలో కొట్టుకుపోతున్న ఇద్దరు రైల్వే ట్రాక్ మాన్ లను బాపట్ల జిల్లా చిన్నగంజాం పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రాణాలకు తెగించి కాపాడారని జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ తెలిపారు 29 వ తేదీ బుధవారం రోజున ఉప్పుగుండూరు సమీపంలో ఉన్న సప్త వద్ద కాలవలో జారిపడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇద్దరినీ పోలీస్ సిబ్బంది కాపాడటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ ముంథా తుఫాను తీరం దాటిన తర్వాత జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ చర్యలను ముమ్మరంగా చేస్తున్నారని, ఏదైనా ఆపద వస్తే తక్షణమే స్పందిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ఉప్పుగుండూరు మరియు నీలాయపాలెం గ్రామాల మధ్య ఉన్న కాలువ దాటుతుండగా ఇద్దరు గణేష్ మరియు బాలాజీ రెడ్డి అనే ఇద్దరు రైల్వే ట్రాక్ మాన్ లు ప్రమాదవశాత్తు వారి బైక్ తో సహా కాలువలో పడిపోయి కొట్టుకుపోతుండగా సమీపంలో విధులు నిర్వహిస్తున్న



చిన్నగంజాం పోలీస్ స్టేషన్ కు చెందిన అన్సర్ భాష కానిస్టేబుల్, శివశంకర్ రెడ్డి హెూంగార్డు ఇద్దరు కూడా తమ ప్రాణాలకు తెగించి తాళ్ళ సహాయంతో ఇద్దరిని రక్షించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చినారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసులు

రాయల్ జర్నలిజం (చీరాల) అక్టోబర్ 29 :బాపట్ల జిల్లా కారంచేడు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ వారి సిబ్బంది మొంథా తుఫాన్ గాలుల తీవ్రత కారణంగా చీరాల%–%స్వర్ణ రోడ్ మధ్యలో రోడ్డుపై పడిపోయిన చెట్లను వెంటనే గుర్తించి, వేగంగా స్పందించి వాటిని తొలగించారు.కారంచేడు ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి క్షణాల్లో చెట్లను తొలగించి, రహదారిపై వాహనాల రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు.పోలీస్ శాఖ వేగవంతంగా స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు తీసుకుంటున్న చర్యల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ నేతృత్వంలో పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని ప్రజల ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకున్నారు ... కొలుసు పార్థసారథి

రాయల్ జర్నలిజం (చీరాల) అక్టోబర్ 29 :అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మొంథా తుపాను ప్రభావం నుండి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం, చీరాల నుండి పర్చూరు మార్గంలో గల రొంపేరు కుడి మేజర్ కాలువను, పర్చూరు వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలసి బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచార మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ తుఫాన్ నుండి ప్రజలను రక్షించుటలో, నష్టాన్ని తగ్గించుటలో, ప్రాణ నష్టం లేకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, అధికారులందరూ



సమన్వయంతో పని చేశారని ఆయన తెలిపారు. పర్చూరు వాగు ఊహించని రీతిలో ప్రవహిస్తూ పర్చూరు, నాగులపాలెం ను వరద నీటితో చుట్టుముట్టిందని ఆయన తెలిపారు. పర్చూరు వాగు సామర్థ్యం 5500 క్యూసెక్కులు మాత్రమేనని ఆయన తెలిపారు. పల్నాడు, చిలకలూరిపేట, అద్దంకిలో కురిసిన వర్షం కారణంగా పర్చూరు వాగులో 9 నుండి 11వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరిందని ఆయన తెలిపారు. ఈ వరద నీటిని తరలించుటకు జిల్లా కలెక్టర్ ఒక మంచి నిర్ణయాన్ని తీసుకుని నీటిని తరలించి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. సరైన సమయంలో జిల్లా యంత్రాంగం స్పందించకపోతే పర్చూరుకు, ఉప్పుటూరు గ్రామమునకు నష్టం జరిగేదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి రాకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉమామహేశ్వరరావు, డ్రైనేజీ శాఖ అధికారులు, నేషనల్ హైవే అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఆస్తి, పంట నష్టం వివరాలను అధికారులకు ఇవ్వండి

- రోజంతా తుఫాను సహాయ చర్యల్లోనే ఎంపీ పుట్టా మహేష్ కుమార్
- తుఫాన్ ప్రభావిత గ్రామాల నుంచి ఎంపీకు ఫోన్లు.
- అధికారులు, పార్టీ నాయకులతో సహాయ చర్యలు
- పగలు గ్రామాల్లో పర్యటనలు, రాత్రి సమయంలో కూడా టెలిఫోన్ కాల్స్ తో అప్రమత్తం చేసిన ఎంపీ

**ఏలూరు(అక్టోబర్ 29):**



తీవ్ర తుఫాను సందర్భంగా ఏ సమయంలో ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ఫోన్ నెంబర్లతో సహా ఇచ్చిన ప్రకటనకు పలు గ్రామాల నుంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా టీ.నరసాపురం, పోలవరం, ముదినేపల్లి మండలాల నుంచి ఎంపీ ఫోన్ కు మంగళవారం రాత్రి 11:00 నుంచి, బుధవారం ఉదయం వరకూ పలువురు కాల్ చేసి తమకు తుఫాన్, భారీ వర్షాలు, తీవ్ర గాలులు కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. కాల్స్ కు స్పందించి బాధితులతో స్వయంగా మాట్లాడిన ఎంపీ వెంటనే వెళ్లి వారిని ఆదుకోవలసిందిగా ఆయా ప్రాంతాల మండల పార్టీ నాయకులను, అధికారులను ఆదేశించారు. కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం 14 వ వార్డులో కరెంటు వైర్లు క్రిందకి వేలాడుతూ ప్రజల భయాందోళన గురవుతున్న సమయంలో ప్రజలు మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఫోన్ ద్వారా ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారికి సమస్యను తెలియజేయడం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా కరెంటు సమస్యను తీర్చాలని, తుఫాన్ కారణంగా ఒరిగిపోయిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.పోలవరం మండలం పాతపట్టిసం గ్రామం వద్ద కొవ్వాడ కాల్వ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతూ ఫోన్ చేయడంతో స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కాలువ డిఈ తో, ఇతర అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కాలువ ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, సహాయ చర్యలకు సిద్ధంగా ఉండాలని, పరిస్థితి ప్రమాదకరంగా మారితే, పై అధికారుల దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. మూడు రోజులుగా జిల్లాలో తుఫాను సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పలు తుఫాను ప్రభావిత గ్రామాల ప్రజలతో టెలిఫోన్ కాల్స్ ద్వారా మాట్లాడుతూ.. తుఫాన్ తీవ్రత తగ్గిందని, అధికారులు, నాయకులు గ్రామాలలో అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా పనిచేశారని, ఎక్కడైనా ఆస్తి నష్టం, పంట నష్టం, పశు నష్టం జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మూడు రోజులుగా పగలంతా తుఫాను ప్రభావిత గ్రామాల్లో పర్యటిస్తూ, రాత్రి సమయంలో కూడా తన క్యాంపు కార్యాలయం ఉండి, తన మొబైల్ కు వస్తున్న కాల్స్ కు స్పందిస్తూ, సహాయ చర్యలు చేపడుతున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఎంపీ గారి స్పందనకు పలు గ్రామాల ప్రజల, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన : మంత్రి తుమ్మల

**ఖమ్మం**



భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి తుమ్మల మొంత తుఫాను తీరం దాటిన నేపథ్యంలో గత రాత్రి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం ఖమ్మం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్లో మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లకు మంత్రి తుమ్మల పలు సూచనలు, కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, రైతులు రైతులు, పశువుల కాపర్లు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని, అందుకోసం పోలీసు సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రధాన రిజర్వాయర్లు నిండుకుండలా ఉన్నాయని, ఈ వర్ష ప్రభావంతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణ గా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి తుమ్మల కోరారు. అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటికి రావద్దని మంత్రి తుమ్మల అన్నారు.

# అత్యున్నత వేదికపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరపున ప్రాతినిధ్యం నున్న నర్సాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద..

**భీమవరం**

.నర్సాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద ఎకతా దివస్ పరేడ్‌లో ఏపీ పోలీస్ కన్టింజెంట్‌కు నేతృత్వంనర్సాపురం, ఆంధ్రప్రదేశ్ నర్సాపురం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ డాక్టర్ శ్రీవేద , గుజరాత్‌లోని కేవాడియాలో జరగబోయే ప్రతిష్ఠాత్మక ఎకతా దివస్ పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కన్టింజెంట్ కమాండర్ గా ఎంపికయ్యారు. భారత దేశ ప్రధాని సాన్నిధ్యంలో, భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతోంది.ఈ గౌరవం డాక్టర్ శ్రీవేద అసామాన్య సేవా భావం, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాలకు చెందిన అత్యున్నత గుర్తింపు. ప్రధాని సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు, ఆమె ప్రస్తుతం కేవాడియాలో పరేడ్ రిహార్సల్స్‌లో పాల్గొంటున్నారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్



జయంతి సందర్భంగా నిర్వహించబడే ఎకతా దివస్, జాతీయ ఐక్యత మరియు అఖండత్వానికి ప్రతీక. దేశవ్యాప్తంగా అత్యున్నత వేదికపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించడం, రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో ఉన్న క్రమశిక్షణ,నిబద్ధత ఉన్నతతను ప్రతిబింబిస్తుంది.

# గుంటుపల్లి గుహలు: ఆంధ్రప్రదేశ్‌కి అజంతాల సమాన వైభవం

**కామవరపుకోట** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా



కామవరపుకోట మండలంలో ఉన్న గుంటుపల్లి గ్రామంపురాతన బౌద్ధ వారసత్వానికి నిలువెత్తు సాక్ష్యం. ఏలూరు నుండి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో, విజయవాడ రైల్వే జంక్షన్ నుండి 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం, తూర్పు కనుమలలోని గుర్రపు నాడా ఆకారపు కొండపై వెలసిన రాతి గుహలతో ప్రసిద్ధి పొందింది.

**చారిత్రక ప్రాముఖ్యత** 1886లో రాబర్ట్ సెవెల్ ఈ గుహలను కనుగొన్నాడు. అనంతరం అలెగ్జాండర్ రియా, ఏ.హెచ్. లాంగ్‌హర్స్ట్ వంటి పురావస్తు శాస్త్రవేత్తలు ఇక్కడ తవ్వకాలు నిర్వహించారు. స్వాతంత్ర్యానంతరం భారత పురావస్తు శాఖ మరిన్ని ఇటుక, రాతి స్తూపాలను వెలికితీసింది.శాసనాల ప్రకారం ఈ కొండను "మహానాగపర్వతం" అని పిలిచేవారు. ఒక ముఖ్య శాసనంలో మహామేఘవాహన వంశానికి చెందిన సాదా మహారాజు (కలింగ, మహిషక దేశాధిపతి) ఇక్కడి మండప నిర్మాణానికి కారణమని పేర్కొనబడింది.


**బౌద్ధ గుహాల వైశిష్ట్యం**గుంటుపల్లి కొండపై తూర్పు, ఉత్తర దిశల వైపునకు ముఖంగా ఉన్న రాతితో చెక్కిన గుహలు ఉన్నాయి. ఈ గుహలలో అత్యంత ప్రాముఖ్యమైంది .

**వృత్త (గుండ్రటి) చైత్య గుహ**

%లక్షణాలు: ఈ చైత్యం లోయ యొక్క దక్షిణ చివరన ఉంది. దీని మధ్యలో రాతితో చెక్కబడిన గుండ్రటి స్థూపం ఉంది, దాని చుట్టూ ప్రదక్షిణాపథం కోసం స్థలం ఉంది.పరిమాణం: దీని లోపలి కొలత 5.4 మీటర్ల వ్యాసం కలిగి ఉంది మరియు గోపురం ఆకారపు పైకప్పు 4.4 మీటర్ల ఎత్తులో ఉంది.ప్రత్యేకత: పైకప్పుపై ఉన్న వంపు తిరిగిన పలకలు ఒక చెక్క గుడిసెను (కుట) పోలి ఉంటాయి, ఇది ఆనాటి చెక్క నిర్మాణాల అనుకరణ.

స్థానికులు ఈ చైత్యాన్ని ధర్మలింగేశ్వర స్వామి దేవాలయం గా పూజిస్తారు. శివరాత్రి నాడు ముఖ్యంగా మహిళలు ఈ దేవాలయాన్ని సంతానప్రదాతగా ఆరాధిస్తారు.

**విహారాలు మరియు స్తూపాలు** ఇక్కడి రాతిచెక్కిన విహారాలు చతురస్రాకారంలో ఉంటాయి. మధ్యలో ప్రవేశద్వారం, ఇరువైపులా చిన్న కిటికీలు, వెనుక భాగంలో రాతి పీఠం ఉంటాయి ა ఇవి బౌద్ధ భిక్షువుల నివాస గృహాలుగా ఉపయోగించబడ్డాయి.కొండపై



గుహలతో పాటు ఇటుక, రాతితో నిర్మించిన స్తూపాలు మరియు మండపాలు కూడా ఉన్నాయి. తూర్పు చివర ఉన్న ఇటుక చైత్యం మెట్లతో కూడిన ఎత్తైన వేదికపై ఉంది. ఇవన్నీ బౌద్ధ కాలంలోని గొప్ప శిల్ప నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయి.

**పురావస్తు ఆవిష్కరణలు**


తవ్వకాలలో బుద్ధుడి నిలబడి ఉన్న విగ్రహాలు, రాతి ధాతు పేటికలు, బంగారు పూసలు, మట్టి శిఖరాలు, ఇనుప వస్తువులు బయటపడ్డాయి. ఇవన్నీ ప్రస్తుతం చెన్నై ప్రభుత్వ మ్యూజియంలో భద్రపరచబడ్డాయి.

**బౌద్ధం నుండి శైవం వైపు మార్పు**

మధ్యయుగ కాలంలో పురాతన చైత్య గుహ ఒక శైవ దేవాలయంగా మారింది. దీనికి "ధర్మలింగేశ్వర" అని పేరు పెట్టి, ముందు భాగంలో నంది విగ్రహం ప్రతిష్ఠించారు. ఇది హిందూ, బౌద్ధ సంస్కృతుల మేళవింపుకు చిహ్నం.

**అజంతాల సమాన గౌరవం**

గుంటుపల్లి కొండల భౌగోళిక ఆకారం, గుహల నిర్మాణ శైలి, రాతి శిల్పకళ అన్నీ కలిపి దీన్ని "ఆంధ్రప్రదేశ్‌కి అజంతాలు" అని పిలవదగిన స్థాయికి తీసుకెళ్లాయి.



**సమీప ప్రాంత పరిశోధనలు** కంఠమనేనివారి గూడెం వద్ద జరిగిన తవ్వకాలలో మరో చైత్యం, బౌద్ధ అవశేషాలు, 2వ శతాబ్దపు శాసనం బయటపడ్డాయి. ఈ శాసనంలో "ధాకినియాన" అనే కొత్త బౌద్ధ పంథా ప్రస్తావించబడింది ა

**ముగింపు:** గుంటుపల్లి గుహలు బౌద్ధ చరిత్రకు మణిహారం. రాతిలో చెక్కిన ఆధ్యాత్మికత, కళాత్మకత, మానవ కృషి – ఈ గుహలను కేవలం శిల్పకళా వైభవం కాకుండా భారత వారసత్వంలో ఒక అమూల్య సంపదగా నిలిపాయి. ఇంతటి మహోన్నత చారిత్రక సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది.



**రచన మరియు సేకరణ**
**పోరంకి నాగరాజు,**
**హిందీ ఉపాధ్యాయులు ,**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,**
**జీలకర్రగూడెం ,కామవరపుకోట ( మం)**

## స్వతంత్రం వచ్చి 78 సం.లు అయినా...

# ఇంకా బానిస బతుకులేనా : కొలికపూడి ప్రభు మాదిగ పిలుపు

- అవినీతిని ఎదురిద్దాం నిజమైన ప్రజాస్వామ్య స్వాతంత్రాన్ని సాధిద్దాం
- మనం ఊహించిన స్వాతంత్ర్యం కాదు– ఇది బానిస బతుకుల కొత్త రూపం

**పెనుబల్లి**

ఖమ్మం జిల్లా పెనుబల్లి లో కొలికపూడి ప్రభు మాదిగ పిలుపునిచ్చారు .స్వతంత్రం వచ్చి 78 సం.రాలు అయినా..ఇంకా బానిస బతుకులు బ్రతుకుతున్న ప్రజలు .భారతదేశానికి స్వతంత్రం వచ్చినా..ఇంకా అన్యాయం, అవినీతి, కులవివక్ష, పేదరికం మోకాళ్ల మీద పడేలా చేస్తోంది.ఇది మనం ఊహించిన స్వాతంత్ర్యం కాదు– ఇది బానిస బతుకుల కొత్త రూపం. ఇప్పుడు సమయం వచ్చింది –బానిస బతుకులు ముగిద్దాం .అవినీతిని ఎదురిద్దాం నిజమైన ప్రజాస్వామ్య స్వాతంత్రాన్ని సాధిద్దాం ఎం ఎస్ పి నాయకులు ప్రభు మాదిగ పిలుపు: మన హక్కుల కోసం, మన గౌరవం కోసం, మన భవిష్యత్తు కోసం –ప్రతి పౌరుడు ముందుకు రావాలి . మంచి ప్రశ్న. ఒక ప్రజాసేవకుడు (పబ్లిక్ ప్రభుత్వం అధికారి) తప్పు చేసినపుడు దానికి అనేక రకాల శిక్షలు, సెక్షన్లు, ఇంకా సేవా/ నియామక చర్యలు వర్తిస్తాయి పరిస్థితి (తప్పుడు స్వార్థం, లంచం, నరహత్య, అని సంగతి) మీద ఆధారపడి మారుతుంది. క్రింద ముఖ్యమైన విభాగాలు, సాధారణ ఉదాహరణలు మరియు సంబందిత న్యాయ నిబంధనలు తెలుగులో ఇచ్చాను (ప్రతీ ముఖ్య వాక్యానికి వెబ్ సోర్స్ లను జోడించాను): సర్వసాధారణంగా వచ్చే ఐపిసి సెక్షన్లు (సాధారణ నేరాలు) పబ్లిక్ సర్వంట్ చట్టాన్ని లంఘించినప్పుడు సెక్షన్ 166 ఐపీసీ (పబ్లిక్ సర్వెంట్ డిసోబెయింగ్ లా ).సాక్ష్యాన్ని తొక్కించడం/ తప్పుడు కేసు వేయించడం సెక్షన్ 191–193 ), సెక్షన్ 211 (ఫాల్స్ ఛార్జ్ ) వంటి సెక్షన్లు వర్తించొచ్చు. ఎన్ ఈ డి రగ్గా లేదా హానికర చర్యలు కారణంగా గందరగోళం/– సెక్షన్ 323/325 (హార్ట్ ), 326 ( గ్రివౌస్ హార్ట్ ), 302/304 ( సంబంధించినలా) వర్తిస్తాయి. పోలీసు/కస్టడీ



దాడులు లేదా టార్చర్ సంభవిస్తే కస్టడీలో హింస/అత్యాచారం వస్తే ఐపిసి 330,331 ), 342 రాంగ్ ఫుల్ కాన్ ఫైన్ మెంట్ ) వర్తుతాయిబీ దీనిపై విచారణలు, ఎఫ్ ఐ ఆర్ లు తీసుకోవచ్చు. అంతేకాదు, కస్టడీ మరణాలపై ప్రత్యేక చట్టాలు/లోకల్ ప్రక్రియలు ఉంటాయి. అమ్మాయిల్/లంచం/ ధనం దోపిడి – లంచు/అనుచిత లాభం లంచు లేదా దోపిడీ కేసులిసిందైతే ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ ఏ సి టీ సెక్షన్ 7, సెక్షన్ 13 (క్రిమినల్ మిస్ కండక్ట్ ) విద్యమూలాల 019– ఇవి దోపిడికి ఉద్దేశించిన తీవ్రమైన నేరాలు, అధికారిక ప్రయోజనానికి వ్యతిరేకంగా ఆచరణ చెల్లింపుల లేదా గ్రహీతల మీద దోషం ప్రభుత్వ ఆస్తుల దుర్వ్యవహారానికి ఐ పి సి 409 (క్రిమినల్ బ్రేక్ ఆఫ్ ట్రస్ట్ బై పబ్లిక్ సర్వెంట్ ) ?? వర్తించవచ్చు.ప్రాసిక్యూషన్కు ముందస్తు అనుమతి (శాంక్షన్) –సెక్షన్ 197 సి ర్ పిసి , పి సి ఎ సి టి కొన్నిసార్లు ప్రభుత్వ అధికారులపై నేరంగా కేసు పెట్టడానికి సెక్షన్ 19 / శాంక్షన్ – : సెక్షన్ 197 సి ర్ పిసి ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ ఎ సి టి లోని నిబంధనలు. కానీ ఈ సాంకేతికతకు అనేక అపు–వివరణలు, కోర్టు తీర్పుల ద్వారా కార్యాచరణలో విరుద్ధతలు ఉన్నాయి – కొన్ని ఆచరణాత్మక అవకాశం యొక్క అపవాదాలు (అఫీషియల్ డ్యూటీ కింద ఆచరణ కాకపోతే) అనుమతి అవసరం ఉండకపోవచ్చని కోర్టులు చెప్పారు. కాబట్టి ప్రతి కేసు పరిస్థితే ఆధారంగా చూడాలి. శిక్షలు మాత్రమే కాదు సేవా/ అడ్మినిస్ట్రేటివ్ చర్యలు ఫిర్యాదు కనుక, అధికారిని సస్పెండ్ చేయడం, ( డిసిప్లినరీ ఎంక్వైరీ ) తొలగింపు, జీతం నిలిపివేత వంటి సేవా సంబంధి శిక్షలు కూడా చేస్తారు – ఇవి సి ర్ పిసి ఇనకంపోజిషన్ కాకుండా ప్రభుత్వ డిపార్ట్మెంట్ చట్టాల ప్రకారమే ఉంటాయి. అంతేకాదు, పోలీస్ పాలిసీ అందుబాటులో పోలీస్ కంప్లయింట్స్ అథారిటీల ద్వారా స్వతంత్ర విచారణలూ ఉంటాయి (సుప్రీంకోర్టు సూచనలు). ప్రాయోగికంగా మీరు ఏం చేయగలరు. (సలహా) మీకో అధికారిక ఫిర్యాదు ఉంటే మొదట: స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఆర్ ఐ/నోటీసు నమోదు.ఆరోపణలు అధికార సేవా పరంగా ఉంటే సంబంధిత (డిపార్ట్మెంటల్ కంప్లైంట్) ఇవ్వండి.లంచు/అనుచిత ప్రయోజనాల గురించి అయితే ఎ సి బి/ఎ సి బి – లైక్ సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చు (స్టేట్ ఆధారంగా). న్యాయసహాయం కావాలంటే ఒక న్యాయవాది (క్రిమినల్ లాయర్ ) సంప్రదించి, సెక్షన్ అవసరమా కాదా ఆ విశ్లేషణ చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో మంచాల విష్ణు మాదిగ ,మంచాల నాగేశ్వరావు మాదిగ , సింగిచాల కృష్ణ మాదిగ , జొన్నగట్ల రామకృష్ణ మాదిగ. , జాతీయ నాయకులు కొలిక పోగువెంకటేశ్వరరావు , పెనుబల్లి మండల గౌడ్ సంఘం చీఫ్ నరసరావు లు పాల్గొన్నారు.

# రైతుల అద్భుత ఆలోచన.. బొప్పాయి పాలతో లక్షల్లో ఆదాయం, లీటర్ ఎంతో తెలుసా.. ఐడియా అదిరింది



అమరావతి : కర్నూలు జిల్లా రైతులు బొప్పాయి సాగుతో పాటు, పాల సేకరణ ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నారు. తొమ్మిది నెలల తర్వాత పండ్లు, 13 నెలల తర్వాత కాయల నుంచి పాలు సేకరిస్తున్నారు. తెల్లవారుజామున గాట్లు పెట్టి సేకరించే ఈ పాలతో ఎకరాకు రూ.24 వేల వరకు ఆదాయం వస్తోంది. మందులు, కాస్మోటిక్స్ తయారీలో వాడే ఈ పాలను బెంగళూరు, చెన్నైతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.కర్నూలు జిల్లాలో రైతులు బొప్పాయి సాగుతో పాటు, దాని పాల సేకరణ ద్వారా అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. చాగలమర్రి మండలంలో విత్తనం నాటిన తొమ్మిది నెలలకు పండే బొప్పాయి పండ్లను సేకరిస్తారు. చాగలమర్రి మండలంతో పాటు, చిన్నవంగలి, వైఎస్సార్ కడప జిల్లాలోని కానగూడూరు, క్రిష్ణంపల్లె గ్రామాల్లో సుమారు 1200 ఎకరాల్లో రైతులు బొప్పాయిని సాగు చేస్తున్నారు. విత్తనం వేసిన తొమ్మిది నెలల తర్వాత బొప్పాయి పండ్లు చేతికొస్తాయి. పండ్ల సేకరణ పూర్తయిన తర్వాత, మరో మూడు నెలలు ఆగి, అంటే పంట చేతికొచ్చిన 13 నెలల తర్వాత, మిగిలిపోయిన లేదా ముదిరిన కాయల నుంచి పాలను సేకరిస్తారు.ఈ పాల సేకరణ ప్రక్రియ చాలా సులభం.. తెల్లవారుజామున, సూర్యోదయానికి ముందే బొప్పాయి కాయలకు గాట్లు పెడతారు. ఇలా చేస్తే కేవలం రెండు గంటల్లోనే కాయల నుంచి తెల్లటి పాలు ఊరుతాయి. ఈ పాలను స్థానిక రైతుల నుంచి రాయచోటి, రాజంపేట ప్రాంతాలకు చెందిన వ్యాపారులు కొనుగోలు చేస్తారు. ప్రస్తుతం, 20 లీటర్ల బొప్పాయి పాలు రూ.6 వేల ధర పలుకుతున్నాయి. పాల సేకరణ ద్వారా రైతులకు మంచి ఆదాయం వస్తోంది. ఎకరాకు సుమారు 3 నుంచి 4 డ్రమ్ముల పాలు సేకరించవచ్చు. దీని ద్వారా ఎకరాకు పాల సేకరణ నుంచే రైతుకు రూ.24 వేల వరకు ఆదాయం లభిస్తుంది. ఇలా లక్షల్లో ఆదాయం వస్తుంది.ఈ బొప్పాయి పాలను వివిధ పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా మందులు, కాస్మోటిక్స్, సబ్బుల తయారీలో వీటిని వాడుతున్నారు. అంతేకాకుండా, నాణ్యతను బట్టి బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు, కొన్నిసార్లు విదేశాలకు కూడా ఈ పాలను ఎగుమతి చేస్తున్నారు. బొప్పాయి సాగులో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఈ పాల సేకరణ ఒక అదనపు ఆదాయ మార్గంగా ఉపయోగపడుతుంది. దీనివల్ల రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. మొత్తం మీద కర్నూలు జిల్లాలో రైతులు బొప్పాయి పాలతో ఆదాయం సంపాదిస్తున్నారు. ఈ వినూత్న ఆలోచన రాష్ట్రంలో ఎంతోమంది రైతులకు ఆదర్శంగా మారుతుందని భావిస్తున్నారు.

# ఏపీలో వారందరికి ప్రభుత్వ ఉద్యోగాలు..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల ఉద్యోగాల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 2002లో నియమితులై, తర్వాత కోర్టు ఉత్తర్వులతో ఉద్యోగాలు కోల్పోయిన 1,200 మందికి 2013లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో మళ్లీ ఉద్యోగాలు కల్పించింది. ఈ నియామకాలను సుప్రీంకోర్టు తాజాగా ఖరారు చేయడంతో వారికి ఊరట లభించింది. ఈ తీర్పుతో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1,200 మంది జీవోఆర్‌టీ నంబరు 1207 కింద మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు నియమితులయ్యారు. 2002 జులై 20న వీరి నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఆ తర్వాత కోర్టులు జారీ చేసిన ఉత్తర్వుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయారు. అయితే అప్పటి రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వం మానవతా దృక్పథంతో 2013లో మళ్లీ కొత్తగా ఉద్యోగాల్లోకి (11 ఏళ్ల ఉద్యోగ అనుభవం ఉందని) తీసుకుంది. ఈ మేరకు ఆ తర్వాత కోర్టుల్లో కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు తాజాగా ఆ నియామకాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో వారందరికి ఊరట దక్కింది. ఈ మేరకు జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి నియమించిన 1,200 మంది నియామకాలపై స్పష్టత వచ్చింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002 జులై 20న అప్పటి ప్రభుత్వం 2,324 %పీనాూ% పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నియామకాల్లో అవకతవకలున్నాయని కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు విచారణ జరిపి, 2003 సెప్టెంబర్ 11న ఆ నియామకాలను రద్దు చేసింది. మెరిట్ జాబితాను మళ్లీ తయారుచేసి, కొత్తగా నియామకాలు చేపట్టాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో నష్టపోయినవారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులపై స్టేటస్‌కో విధించి, 2011 వరకు కేసును విచారించింది. ఈలోగా, 2002 నోటిఫికేషన్ ప్రకారం నియమితులైనవారు 2011 వరకు ఉద్యోగాల్లో కొనసాగారు. చివరకు, 2011 ఆగస్టు 9న సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తుది తీర్పు వెలువరించింది. దీంతో, 2002 నోటిఫికేషన్ ప్రకారం నియమితులైన వారిలో 1,200 మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది.సుదీర్ఘకాలం ఉద్యోగాలు చేసి, వయస్సు దాటిపోయిన వారిని మానవతా దృక్పథంతో ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దీనికి స్పందించి, రాష్ట్ర ప్రభుత్వం 2013 ఆగస్టు 19న జీవోఆర్టీ నంబరు 1207 జారీ చేసింది. ఈ జీవో ప్రకారం, అర్హత వయస్సు దాటిన వారికి కొత్తగా ఉద్యోగాలు కల్పించారు. అయితే ఈ నిర్ణయంపై కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 2002 నోటిఫికేషన్ ప్రకారం జరిగిన పరీక్షల్లో వీరికంటే ఎక్కువ మార్కులు తెచ్చుకున్నవారు ఉన్నారు. వారు ఈ నియామకాలను అన్యాయంగా భావించి, ఏపీ పరిపాలన ట్రైబ్యునల్, ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ కేసును పరిశీలించి, ఎక్కువ మెరిట్ ఉన్న అభ్యర్థులకే ప్రాధాన్యత ఇవ్వాలని తీర్పు చెప్పింది. తక్కువ మెరిట్ ఉన్నవారిని తొలగించి, అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలని ఆదేశించింది.జీవో ఆర్టీ నంబరు 1207 కింద నియమితులైన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టులో ఓ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ జీవో కింద జరిపిన నియామకాలను ఆమోదించాలని కోర్టును విన్నివించింది. '2002 నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష రాసినవారు మెరిట్ ప్రాతిపదికన మళ్లీ ఉద్యోగాలు క్లెయిమ్ చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వండి' అని కూడా కోర్టును కోరింది. జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతోకూడిన ధర్మాసనం ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని.. తాజాగా ఈ 1,200 మంది నియామకాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.


# ఏపీలో ఆ ఆర్టీసీ డిపోకు పండగే..

## 50 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు, తీరనున్న కష్టాలు




అమరావతి :: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళగిరిలో 50 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. రాజధాని అమరావతికి అనుసంధానంగా, ఈ పర్యావరణహిత బస్సులు రెండు నెలల్లో అందుబాటులోకి వస్తాయి. ఇవి కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, నిర్వహణ ఖర్చులను కూడా ఆదా చేస్తాయి. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీశక్తి' పథకానికి ఇవి మరింత సౌకర్యాన్ని అందిస్తాయి. అలాగే కొత్తగా ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ఎలక్ట్రిక్ బస్సుల్ని నడపాలని భావిస్తోంది. కేంద్రం కొన్ని ఎలక్ట్రిక్ బస్సుల్ని రాష్ట్రానికి కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే మంత్రి నారా లోకేశ్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ ప్రయాణికులకు తీపికబురు చెప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి ముఖ ద్వారంగా మంగళగిరిలో కొత్త ఎలక్ట్రిక్ బస్సులు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. మంగళగిరి ఆర్టీసీ డిపోలో ప్రస్తుతం 35 బస్సులు నడుస్తున్నాయి. అయితే రాజధాని అమరావతికి మంగళగిరి కీలకంగా మారడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అందుకే ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా, పర్యావరణానికి మేలు చేసే ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు.ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనల ప్రకారం మంగళగిరి డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఈ బస్సులు రెండు నెలల్లోగా అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. పాత బస్సుల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించి, వాటి స్థానంలో ఈ కొత్త, పర్యావరణహిత బస్సులను నడపాలని యోచిస్తున్నారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు మంగళగిరి ఆర్టీసీ బస్‌స్టాండ్ నుంచి హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ వంటి కీలక ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తాయి. అంతేకాకుండా, విజయవాడ, తెనాలి, గుంటూరు నగరాలకు కూడా వీటిని నడపనున్నారు. దీనివల్ల వాతావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, బస్సుల నిర్వహణ ఖర్చు కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఆ పథకం కింద ప్రయాణించే మహిళలకు మరింత సౌకర్యవంతంగా ఉంటాయి. కాలుష్యరహిత ప్రయాణంతో పాటు, తక్కువ నిర్వహణ ఖర్చుతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం అంటున్నారు.ఎలక్ట్రికల్ బస్సులు రావడం ఖాయం కావడంతో.. మంగళగిరి ఆర్టీసీ డిపోలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఈ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు దాదాపు మూడు మెగావాట్ల విద్యుత్ అవసరమని అంచనా వేశారు. ఈ విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖకు రూ.4.50 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తాన్ని చెల్లించిన వెంటనే విద్యుత్ శాఖ ఛార్జింగ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఎలక్ట్రికల్ బస్సులు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఇవి దాదాపు 125 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. మంగళగిరి నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే దూరాలు 150 కిలోమీటర్లకు మించి లేవని అధికారులు తెలిపారు. అందువల్ల ఈ ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ సామర్థ్యం ప్రయాణాలకు సరిపోతుందని వారు అంచనా వేశారు.

# నల్లమలలో అరుదైన అతిథి.. సింహాన్ని కూడా ఎదురించగలిగే సత్తా, 154 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే



అమరావతి : అంతరించిపోతున్న అడవి దున్నల (గౌర్) సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ నడుం బిగించింది. నల్లమల అడవుల్లోకి దేశీయ గౌర్‌లను తీసుకురావాలని నిర్ణయించింది. పాపికొండలు, మధ్యప్రదేశ్ వంటి ప్రాంతాల నుంచి 120 దున్నలను తరలించి, గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో ప్రత్యేక ఎన్‌క్లోజర్‌లో సంరక్షించనున్నారు. 158 ఏళ్ల తర్వాత నల్లమల అడవుల్లో గౌర్‌లు మళ్లీ కనిపించనున్నాయి. ఏపీ అటవీశాఖ అధికారులు ఈ అడవి దున్నల్ని త్వరలోనే నల్లమలకు తీసుకురానున్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అంతరించిపోతున్న అడవి దున్నల్ని (గౌర్) సంరక్షణ కోసం సిద్ధమైంది. నల్లమల అడవుల్లోకి దేశీయ అడవి దున్నల్ని తీసుకురావాలని నిర్ణయించారు. మూడు నుంచి నాలుగు బ్యాచ్‌లుగా అడవి దున్నల్ని తీసుకొచ్చేందుకు అటవీశాఖ సిద్ధమైంది. 2024 జనవరిలో పశ్చిమ కనుమల ప్రాంతం నుంచి ఒక అడవి దున్న, వందల కిలోమీటర్లు ప్రయాణించి, పాపికొండల అటవీ ప్రాంతం మీదుగా నల్లమలలోకి ప్రవేశించింది. దీంతో నల్లమల అడవుల్లో (అడవి దున్నల్ని) గౌర్‌ల పునరాగమనంపై ఆశలు పెరిగాయి. అందుకే నల్లమల అడవుల్లో అడవి దున్నల సంఖ్యను పెంచేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జన్యు వైవిధ్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి అడవి దున్నలను తరలించనున్నారు. త్వరలో ఐఎఫ్ఎస్ కమిటీ రానుందని నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. పాపికొండలు, మధ్యప్రదేశ్ వంటి ప్రాంతాల నుంచి మూడు విడతలుగా ఒక్కోసారి 40 చొప్పున మొత్తం 120 దున్నలను తీసుకురానున్నారు. ఈ దున్నల సంరక్షణ కోసం ఆత్మకూరు, గిద్దలూరు అటవీ డివిజన్ల పరిధిలోని గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక ప్రత్యేక ఎన్‌క్లోజర్‌ను నిర్మిస్తున్నారు. ఈ ఎన్‌క్లోజర్‌లో దున్నల మెడకు శాటిలైట్ పరికరాలను అమరుస్తారు. దీని ద్వారా వాటి ఆరోగ్యం, అవి ఎక్కడ ఉన్నాయి, ఎలా ఉన్నాయి అనే విషయాలను నిరంతరం పర్యవేక్షిస్తారు. మొదటగా, ఈ దున్నలను ఎన్‌క్లోజర్‌లో ఉంచి, ఇక్కడి వాతావరణానికి అలవాటు పడేలా చేస్తారు. దాదాపు నెల రోజుల పాటు పర్యవేక్షణ అనంతరం, వాటిని అడవిలోకి వదిలిపెడతారు.ఏపీ ప్రభుత్వ నిర్ణయంతో నల్లమల అడవుల్లో 158 ఏళ్ల తర్వాత మళ్లీ అడవి దున్నలు (గౌర్‌లు) కనిపించనున్నాయి.. వీటిని ఇండియన్ బైసన్‌గా కూడా పిలుస్తారు. 800 కిలోల బరువుండే ఈ గౌర్‌లు సింహాలను కూడా ఎదుర్కొనే శక్తి కలిగి ఉంటాయి.. గుంపులుగా తిరుగుతుంటాయి. 1867లో వేల సంఖ్యలో ఉన్న ఈ గౌర్‌లు 20వ శతాబ్దంలో కనుమరుగయ్యాయి. గాలికుంటు వంటి వ్యాధుల వల్ల ఇవి అంతరించిపోయి ఉండవచ్చని అప్పట్లో భావించారు. అయితే ఇటీవల పశ్చిమ కనుమల నుంచి ఒక గౌర్ నల్లమలలోకి వచ్చాయి. ఈ అడవి దున్నలు అడవులను కాపాడటంలో చాలా ముఖ్యమైనవని చెబుతుంటారు.నల్లమల అటవీ ప్రాంతంలో గతేడాది అడవి దున్న కనిపించింది. వెలుగోడు రేంజ్‌లో మొదట కనిపించిన ఈ దున్న, ప్రస్తుతం బైర్లూటి ఎకో టూరిజం పరిసరాల్లో తిరుగుతోంది. కర్ణాటక నుంచి కృష్ణానదిని దాటుకుని ఇక్కడికి వచ్చి ఉండొచ్చని అటవీ అధికారులు భావిస్తున్నారు. అడవి దున్న పశ్చిమ కనుమల నుంచి వందల కిలోమీటర్లు ప్రయాణించి నల్లమలకు వచ్చి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# తుఫాన్ వచ్చినా తగ్గేదేలే.. నెల్లూరు బాబుల డెడికేషన్.. వీడియో వైరల్..!




అమరావతి : మొంథా తుఫాన్ కోస్తాంధ్రను అతలాకుతలం చేసినా, భారీ వర్షాలు కురిసినా వీళ్లు మాత్రం ఆగలేదు. నెల్లూరులో వరద నీటిని సైతం లెక్కచేయకుండా వైన్ షాపులకు క్యూ కట్టి మందు బాటిల్స్ కొనుగోలు చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. కొందరు నెటిజన్లు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు. మందబాబుల్ని ఎవరూ ఆపలేరంటూ కొందరు సెటైర్లు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌పై మొంథా తుఫాన్ పంజా విసిరింది. కోస్తా జిల్లాలు తుఫాన్ దెబ్బకు చిగురుటాకులా వణికిపోయాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా నివారించింది.. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అక్కడికి తరలించింది. రాష్ట్రంలో కుండపోతవానల దెబ్బకు జనాలు ఇళ్లకే పరిమితం అయ్యారు.. బయటకు రావడానికి భయపడిన పరిస్థితి. ఇంత తుఫాన్ వచ్చినా, భారీ వర్షాలు కురుస్తున్నా వాళ్లు మాత్రం తగ్గేది లేదంటున్నారు. ఎన్ని విపత్తులు వచ్చినా ఆగేది లేదంటున్నారు.. జోరువాన, ఈదురు గాలుల్లో కూడా హీరోల్లా పెద్ద సాహసమే చేశారు. ఇంతకీ ఈ ఎలివేషన్లు ఎవరి గురించి అనుకుంటున్నారా.. వాళ్లేనండి మన ట్యాక్స్ పేయర్స్ మందుబాబులు.సోషల్ మీడియాలో ఓ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఓ వైపు తుఫాన్ దెబ్బకు జనాలు వణికిపోతున్నా మందుబాబులు మాత్రం ఆగడం లేదు.. మందు తాగకపోతే ప్రపంచం తల్లికిందులైపోతుందో ఏమో అన్నట్లుగా సాహసం చేసి మరీ వైన్ షాపులకు క్యూ కట్టారు. ఈ వీడియో నెల్లూరు జిల్లాకు సంబంధించనదిగా నెటిజన్లు షేర్ చేశారు. నెల్లూరు మొత్తం కొట్టుకుపోయినా వీళ్లు మాత్రం ఆగరు.. మందుబాబులకు అంకితం అంటూ వీడియోను వైరల్ చేస్తున్నారు.ఆ వీడియోను గమనిస్తే.. వైన్ షాపు చుట్టూ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి వరద నీరు చేరింది. అయినా సరే అతికష్టం మీద ఆ వరద నీళ్లను దాటుకుని వెళ్లి మరీ మద్యం బాటిళ్లను కొనుగోలు చేశారు. ఈ వీడియోకు నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మామూలుగా ఉండదుగా మరి మన నెల్లూరు వాళ్లతో అంటూ సెటైర్లు పేల్చారు. 'తుఫాన్ కారణంగా నెల్లూరు జిల్లాలో ప్రజలకు ఆ కష్టాలు చూసి.. ఆ బాధ భరించలే లేక మందు తీసుకుంటున్నారు' అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశారు. పసిపిల్లల్ని అలా ట్రోల్ చేయకండి అన్నారు మరో నెటిజన్. అది డెడికేషన్, వాళ్లను ఆపే వరద, తుఫాన్ ఇంకా పుట్టలేదు అంటూ కొందరు కామెంట్స్ చేశారు.

# అధికారులకు చంద్రబాబు కీలక టాస్క్ -నేరుగా ప్రభావిత ప్రాంతాల్లో..!

ఏపీని గజగజలాడించిన 'మొంథా' తీరం దాటింది. తుపాను ప్రభావంతో గాలుల ఇంకా పలు జిల్లాల్లో వీస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. తుఫాను తీరం దాటే వేళ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించింది. తుఫాను తీరం దాటిన తరువాత పరిస్థితుల పైన సీఎం చంద్రబాబు సమీక్షించారు. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేస్తున్నారు. నష్టం పైన అధికారులు అంచనా వేస్తున్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు ఏరియల్ సర్వేకు బయల్దేరారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో చంద్రబాబు ఏరియల్ సర్వే చేయనున్నారు. కోనసీమ జిల్లా, అల్లవరం మండలం ఓడలరేవులో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయనున్నారు. ఓడలరేవు నుంచి రోడ్డు మార్గాన ప్రయాణించి వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలన చేస్తారు. ఏరియల్ సర్వేకు వెళ్లే ముందు జిల్లా కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు నిత్యావసర సరుకులు అందించాలని ఆదేశించారు. తుఫాన్ నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు పలు సూచనలు చేసారు. గత నాలుగైదు రోజుల నుంచి మొంథా తుఫాన్ విషయంలో




సమర్ధవంతంగా వ్యవహరించి నష్టనివారణ చర్యలు చేపట్టామని వివరించారు.సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో సహా అంతా కలిసి టీమ్ గా పని చేసామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కష్టకాలంలో బాధితుల కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. మరో రెండు రోజులు ఇదే విధంగా పని చేస్తే... బాధిత ప్రజలకు మరింత ఊరట ఇవ్వగలమని పేర్కొన్నారు. తుఫాన్ వెలిసింది కాబట్టి... వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పేలా అధికారులు పని చేయాలని సూచించారు.మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి.. వారికేమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలని నిర్దేశించారు. మొంథా తుఫాను వల్ల వివిధ విభాగాల్లో కలిగిన నష్టాన్ని అంచనా వేయాలని... కేంద్రానికి నివేదిక అందివ్వాలని చెప్పారు. తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు వెంటనే అందించాలి... నిర్వాసితులను ఆదుకోవాలన్నారు.ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల నష్టాన్ని చాలా వరకు నివారించగలిగామని చెప్పుకొచ్చారు. తుఫాన్‌ను ఎవరూ నివారించలేరు... కానీ ముందు జాగ్రత్తలతో నష్టాలను నివారించగలుగుతామని చెప్పారు. తుఫాన్ కారణంగా ఇద్దరు చనిపోయారని.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందని చంద్రబాబు వివరించారు.

# బయటపడ్డ రూ. 60 లక్షల కోట్ల బంగారు నిధి.. భారతదేశానికి జాక్‌పాట్



అమరావతి : బంగారం... కేవలం లోహం కాదు, సంపదకు, భద్రతకు, ముఖ్యంగా భారతీయుల సాంస్కృతిక జీవితానికి ప్రతీక. మన దేశంలో బంగారానికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. అయితే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంగారు నిల్వల విషయంలో మనం ఇంకా వెనుకబడి ఉన్నాం. కానీ, ఇప్పుడు వెలుగులోకి వస్తున్న ఒక అద్భుతమైన అవకాశం మన దేశానికి జాక్‌పాట్ లాంటిదని నిపుణులు అంటున్నారు.ప్రపంచవ్యాప్తంగా భూమిలో దాదాపు 2,44,000 మెట్రిక్ టన్నుల బంగారం ఉన్నట్లు అంచనా. అయితే, ఇప్పటివరకు 1,87,000 మెట్రిక్ టన్నుల బంగారం మాత్రమే తవ్వబడింది. అంటే, ఇంకా 57,000 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి భూగర్భంలో నిద్రాణమై ఉంది! ఈ లెక్కల్లోనే ఉంది భారత్‌కు కలిగే అదృష్టం.ప్రపంచంలోనే అత్యధికంగా, ఇంకా తవ్వకానికి నోచుకోని బంగారు నిల్వలు ఉన్న దేశాల జాబితాలో అగ్రస్థానం సంపాదించుకున్న దేశాలు ఇవే:ఆస్ట్రేలియా : కనుగొనబడని బంగారు నిల్వల పరంగా ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇక్కడి భూగర్భంలో దాదాపు 12,000 మెట్రిక్ టన్నుల బంగారం ఉందని అంచనా. దీని ప్రస్తుత విలువ సుమారు %వి%720 బిలియన్లు (?60 లక్షల కోట్లు).రష్యా : రష్యాలోనూ ఆస్ట్రేలియాకు సమానంగా దాదాపు 12,000 మెట్రిక్ టన్నుల భారీ బంగారు నిల్వలు భూగర్భంలో ఉన్నట్లు తెలుస్తోంది.బంగారు నిల్వలు పుష్కలంగా ఉన్న ఆస్ట్రేలియా, రష్యా, ఇండోనేషియా మూడు దేశాలు కూడా భారతదేశానికి స్నేహపూర్వక దేశాలు. ఈ బలమైన దౌత్య సంబంధాల కారణంగా, భారత్ ఈ దేశాల నుండి తక్కువ ధరలకు లేదా రాయితీ పన్ను రేట్లతో బంగారాన్ని దిగుమతి చేసుకునే అవకాశం ఉంది. ఇది దేశీయంగా బంగారు ధరల స్థిరత్వానికి, సరఫరాకు తోడ్పడి, భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రయోజనాన్ని చేకూరుస్తుందని ఆర్థిక నిపుణులు విశ్వసిస్తున్నారు. భారతీయ బంగారం ప్రియులకు, ఇది నిజంగా ఒక సంతోషకరమైన అంశంగా చెప్పవచ్చు.

# హైదరాబాద్ కు 78 కి.మీ దూరంలో అతి ప్రాచీన శివాలయం: కార్తీకమాసంలో దర్శనీయం



అత్యంత పవిత్రంగా భావించే ఈ కార్తీకమాసానికి పురాణాల్లో ఎంతో ప్రాముఖ్యత ఉంది. శివకేశవులకు అత్యంత ప్రీతకరమైన మాసంగా భావిస్తారు. అధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న నెల ఇది. ఈ నెలలో ప్రతి సోమవారం శైవక్షేత్రాలను సందర్శించడానికి భక్తులు ప్రాధాన్యత ఇస్తారు. శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతుంటాయి. దీపారాధనలతో విరాజిల్లుతుంటాయి. ఈ నెల పొడవునా ఒకరకమైన ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిస్తుంటుంది.దీప కాంతులతో శైవ, వైష్ణవాలయాలు ధగధగమంటూ వెలిగిపోతుంటాయి. ఆధ్యాత్మిక సౌరభాన్ని వెదజల్లుతుంటాయి. నదీ స్నానాలు, జపతాపాలు, గ్రామాల్లో తెల్లవారు జామునే వినిపించే భక్తి గీతాలు, ఘంటా నాదాలతో ఓ అనిర్వచనీయమైన అనుభూతిని పంచుతుంటుంది ఈ కార్తీకమాసం. ఓ పాజిటివ్ వైబ్రేషన్స్‌ను కలిగిస్తుంది.ఈ మాసంలో తప్పకుండా దర్శించుకోదగ్గది- వికారాబాద్ సమీపంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం. వందల సంవత్సరాల చరిత్ర గల శివాలయం ఇది. వికారాబాద్ కు ఏడు, హైదరాబాద్ కు 78 కిలోమీటర్ల దూరంలో ఉందీ ఆలయం. రావణ సంహారం తర్వాత రామేశ్వరానికి తిరిగి వచ్చిన శ్రీరాముడికి, అగస్త్య మహర్షి బ్రాహ్మణుడైన రావణుడిని చంపినందుకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని, జ్యోతిర్లింగాలను ప్రతిష్ఠించాలని సూచించారని కథనం.అగస్త్య మహర్షి సూచనల మేరకు శ్రీరాముడు పలు చోట్ల శివలింగాలను ప్రతిష్ఠించారు. అందులో శ్రీరాముడు ఈ ప్రాంతాన్ని సందర్శించి శివలింగాన్ని ప్రతిష్ఠించారని నమ్ముతారు. అభిషేకం కోసం నీటిని వెతుకుతూ ఉండగా ఎంతకూ దొరకలేదు. దీంతో భూమిలోకి బాణం వేయగా, అక్కడ నుండి బుగ్గ (బెలూన్ ఆకారంలో) నీరు ఉద్భవించింది. అందుకే దీనికి బుగ్గ రామలింగేశ్వర స్వామి అనే పేరు వచ్చిందని చెబుతారు.ఇక్కడి భూగర్భ జలధార నిరంతరం ఉద్భవిస్తూనే ఉంటుంది. ఏడాది పొడవునా ప్రవహిస్తుంది. ఆలయం పక్కనే ఉన్న కోనేటిలో కలుస్తుంది. ఈ నీరు చివరికి మూసీ నదికి చేరుతుంది. నందీశ్వరుడి నోటి నుండి వచ్చే ఈ జలధారకు ఔషధ గుణాలు ఉన్నాయని స్థానికుల విశ్వాసం. అనంతగిరి అడవుల్లో అనేక ఔషధ గుణాలు ఉన్న మొక్కల వేర్లను తాకుతూ ఈ నీరు ప్రవహించడం దీనికి కారణమని భావిస్తారు. ఈ నీరు అంత స్వచ్ఛంగా ఉంటుందని, అందులో పడిన సూది లేదా నాణెం కూడా స్పష్టంగా కనిపిస్తుంది.ఈ నీటిని సేవించడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు నయమవుతాయని, అందులో స్నానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయని ఆలయానికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహాశివరాత్రి, కార్తీకమాసంలో భారీ సంఖ్యలో భక్తులు బుగ్గ రామేశ్వరుడిని దర్శించుకుంటారు. తెలంగాణలోని అత్యంత ఆకర్షణీయ పర్యాటక ప్రాంతాలలో ఒకటైన అనంతగిరి కొండలు వికారాబాద్ జిల్లాకు గర్వకారణం.హైదరాబాద్ నగరం గుండా ప్రవహించే మూసీ నది జన్మస్థలమైన అనంతగిరి కొండలు, దాని మంత్రముగ్ధమైన అందంతో అనేక ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తాయి. అనంతగిరి కొండలలో ఉన్న పురాతన అనంత పద్మనాభ స్వామి ఆలయం అనేక మంది సందర్శకులను ఆకర్షిస్తుంది. శ్రీ అనంత పద్మనాభ స్వామి రూపంలో ఉన్న విష్ణుమూర్తి పేరు మీదుగానే అనంతగిరికి ఈ పేరు వచ్చింది. ఈ జిల్లాలో పాంబండ రామలింగేశ్వర ఆలయం, భావిగి భద్రేశ్వర ఆలయం, ఏకంబరేశ్వర్ వంటి అనేక ఇతర దేవాలయాలను దర్శించుకోవచ్చు.

# తొలగని ముప్పు, ఈ జిల్లాలకు తాజా హెచ్చరికలు- అతి భారీ వర్షాలు..!!

అమరావతి : మొంథా తుఫాన్ పంజా విసిరింది. ప్రచండ వేగంతో వీచిన పెనుగాలులు, భారీవర్షాలతో బీభత్సం సృష్టించింది. గతంలో ఏ తుఫాన్ సమయంలోనూ లేనంతగా ఉప్పాడ వద్ద సముద్రం విలయ తాండవం చేసింది. తుఫాన్ తీరం దాటినా ఇంకా భారీ వర్షాల పైన వాతావరణ శాఖ తాజా అలర్ట్ జారీ చేసింది. పాఠశాలలకు 31వ తేదీ వరకు సెలవులు పొడిగించారు. రైళ్లు రద్దు చేసారు. ఇటు, ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఈ రోజు..రేపు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.మొంథా తుఫాన్ తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. తుఫాను తీరం దాటే సమయం లో కోనసీమ జిల్లాలో గంటకు 80 కిలోమీటర్లకు మించిన వేగంతో గాలులు విరుచుకుపడ్డాయి. భారీ వృక్షాలు, వేలాది కొబ్బరి చెట్లు కూలిపోయాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో మధ్యాహ్నం నుంచి జిల్లావ్యాప్తంగా కరెంటు సరఫరా నిలిచిపోయింది. మొంథా' ఉత్తర వాయువ్యంగా తెలంగాణ మీదుగా ప్రయాణించి బుధవారం మధ్యాహ్నం ఛత్తీస్‌గఢ్ వద్ద మరింత బలహీన పడనుంది. తుపాను ప్రభావంతో గాలుల ఇంకా వీస్తున్నాయి. గంటకు 85 కి.మీ నుంచి 95 కి.మీ వేగంతో గాలుల వేగం కొనసాగుతోంది.మొంథా తుఫాన్ విశాఖపట్నం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపించింది. బీచ్ రోడ్డులో సీతకొండపై నుంచి బండరాళ్లు జారి పడ్డాయి. కృష్ణా జిల్లాలో మొంథా బీభత్సం సృష్టించింది. తీరప్రాంతంలో పెనుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. బలమైన గాలులధాటికి రహదారులపై వృక్షాలు విరిగి పడి రాకపోకలు



నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి కృష్ణాజిల్లాలోని తీర ప్రాంతంలో చాలావరకూ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాపై మొంథా తుఫాన్ విరుచ ుకుపడింది .పెనుగాలులతో తీరప్రాంతాన్ని వణికించింది. నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి, కాళ్ల మండలాల్లో భారీ వృక్షాలు కూకటివేళ్లతో సహా నేలకొరిగాయి. ఏలూరు జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కైకలూరు మండలంలో కొల్లేరు వరద ఉధృతి పెరిగింది. దీంతో.. ఈ జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ అలర్ట్ తో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది.

# కట్టు బొట్టు మార్చిన కవిత.. ఆ లేడీ పొలిటీషియన్‌ను గుర్తుకు తెచ్చేలా..!



హైదరాబాద్: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె.. కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లిన తర్వాత.. రాజకీయంగా తన శైలిని మార్చుకున్నారు. ఆమె కట్టుబొట్టు, పబ్లిక్ అప్పియరెన్స్ జయలలితను పోలి ఉన్నాయనే చర్చ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా బలమైన మహిళా నాయకురాలిగా నిలదొక్కుకునేందుకు ఆమె ఈ వ్యూహాత్మక అడుగులు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. జాగృతి జనం బాట యాత్రలో పాల్గొంటూ.. మహిళా సాధికారత, బీసీ రాజ్యాధికారం అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇది ఆమె రాజకీయ భవిష్యత్తుకు కొత్త కోణాన్ని ప్రతిబింబిస్తోంది.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత .. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తన రాజకీయ పయనాన్ని కొత్త కోణంలో ప్రారంభించారు. ఆమె ప్రస్తుత కట్టు, బొట్టు శైలి.. ప్రజా సమక్షంలో ఆమె ఆహార్యం చూస్తుంటే.. తమిళనాడు రాజకీయ చరిత్రలో అమ్మగా గుర్తింపు పొందిన దివంగత ముఖ్యమంత్రి జయలలితను తలపిస్తుందన్న చర్చ తెలంగాణ రాజకీయాల్లో నడుస్తోంది. ఈ మార్పు కేవలం సౌందర్యానికే పరిమితమా లేక జయలలిత తరహాలో బలమైన మహిళా నాయకురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకునేందుకు వేసిన వ్యూహాత్మక అడుగా.. అన్నది ప్రస్తుతం రాజకీయ విశ్లేషకుల మధ్య ప్రధాన ప్రశ్నగా మారింది. రాజకీయాలలో దృష్టిపరమైన గుర్తింపు ఎంత ముఖ్యమో జయలలిత నిరూపించారు. ఆమె ప్రత్యేకమైన వస్త్రధారణ, బాడీ లాంగ్వేజ్.. ధైర్యంగా మాట్లాడే ధోరణి ఆమెను ఐకాన్‌గా మార్చాయి. తాజాగా 'జాగృతి జనం బాట యాత్ర'లో కవిత కట్టుబొట్టు, పబ్లిక్ ఇంటరాక్షన్ స్టైల్‌ను గమనించినవారు.. ఆమె జయలలిత ఆహార్యాన్ని రీక్రియేట్ చేస్తున్నారని భావిస్తున్నారు. ఈ విజువల్ పాలిటిక్స్ ద్వారా ఆమె ప్రేక్షకుల మనసుల్లో బలమైన నాయకురాలిగా నిలిచిపోవాలనే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మహిళా ఓటు బ్యాంకులో బలమైన సెంటిమెంట్‌ను క్రియేట్ చేయాలనే ఉద్దేశంతోనే కవిత ఈ నాయకత్వ శైలిని ఎంచుకున్నారని చర్చ జరుగుతోంది. ఇది మహిళా సాధికారతకు ప్రతీకగా.. సాఫ్ట్ లీడర్ ఇమేజ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కవిత వేస్తున్న ప్రతి అడుగు.. జనం బాటలో నేరుగా ప్రజలను కలవడం, సాఫ్ట్ స్పీచ్‌తో పాటు విమర్శలు చేయడం.. ఇవన్నీ కూడా 'తాను తిరిగి వచ్చాను.. రాజకీయ ఆట ఇంకా ముగియలేదు' అనే స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కవిత తన రాజకీయ ప్రయాణంలో ఇమేజ్ గేమ్‌కే పరిమితం కాకుండా.. బలమైన సామాజిక అజెండాను ఎంచుకున్నారు. ఆమె ప్రధానంగా బీసీల అజెండాను భుజాన వేసుకుంటున్నట్టు కనిపిస్తోంది. రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారంపై ఉన్న బలమైన డిమాండ్‌ను ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. తన తండ్రి కేసీఆర్‌తో రాజకీయ విభేదాలు వచ్చినా.. అవినీతి ఆరోపణలు ఎదురైనా, తెలంగాణ అస్తిత్వాన్ని , బీసీ వాదాన్ని ప్రచారం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు.కవిత గతంలో మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేశారు. ఇప్పుడు ఈ అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకువచ్చి.. బీసీ వాదంతో కలిపి సమపాలనలో ముందుకు తీసుకువెళితే.. మహిళా లోకాన్ని రాజకీయంగా చైతన్యం చేయగలుగుతారని భావిస్తున్నారు. ఏ ఇతర పార్టీలో చేరినా తగిన ప్రాధాన్యత లభించకపోవచ్చు.. అలాగే తండ్రిని విమర్శించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. కాబట్టి.. సొంత పార్టీని ఏర్పాటు చేయడం ద్వారా తను అనుకున్న రాజకీయ మార్గంలో వెళ్లడానికి.. రాజకీయ ఉనికిని చాటుకోవడానికి ఇది సరైన మార్గం అని కవిత విశ్వసిస్తున్నట్టు కనిపిస్తోంది.అయితే.. జయలలితకు ఉన్న మాస్ ఇమేజ్ రావాలంటే.. కేవలం కట్టుబొట్టు సరిపోదు, నేరుగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి.. ప్రజల కష్ట సుఖాలను పంచుకొని, వారికి కొత్త పరిష్కారాలను చూపించగలిగితేనే మాస్ లీడర్‌గా స్థిరపడగలుగుతారని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా.. ఆమె జయలలితను గుర్తు చేసే విధంగా అప్పియరెన్స్ ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్.. ఇసుక గురించి నో టెన్షన్, సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్: పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇసుక సరఫరాకు త్వరలో 'శాండ్ యాప్' రానుంది. నిర్మాణ సామగ్రి ధరల నియంత్రణకు కమిటీలు ఏర్పాటు చేస్తారు. ఇప్పటివరకు 2.25 లక్షల మంది లబ్ధిదారులు పనులు ప్రారంభించారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నారు.తెలంగాణలో పేదలకు సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకత పెంచడానికి, నాణ్యమైన సామాగ్రి సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇసుక నిరంతరాయంగా సరఫరా చేసేందుకు త్వరలో 'శాండ్ యాప్'ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఇళ్ల పథకం పేరుతో జరిగే ఇసుక అక్రమాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా నిర్మాణ సామగ్రి ధరలు పెరగకుండా ఉండేందుకు ధరల నియంత్రణ కమిటీల ద్వారా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎండీ గౌతమ్ పథకం పురోగతిని



వివరించారు. ఈ ఏడాది మే నెలలో అన్ని మండలాల్లో ప్రారంభమైన ఈ పథకంలో ఇప్పటివరకు 2.25 లక్షల మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు ప్రారంభించారని చెప్పారు. ఇందులో 95 వేల ఇళ్లు పునాది దశలో, 37 వేలు గోడల దశలో, 29 వేల ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయన్నారు. ఈ నెల 27 నాటికి లబ్ధిదారుల ఖాతాలో రూ.2,526 కోట్లు జమ చేసినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం, మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి వచ్చే వాటా సొమ్ముతో కలిపి దశల వారీగా మొత్తం రూ.5 లక్షలు అందిస్తున్నామని, పీఎంఏవై-గ్రామీణ యాప్‌లో ఇందిరమ్మ ఇళ్ల వివరాల నమోదు ప్రక్రియ చివరి దశకు వచ్చిందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందుగా లక్ష రూపాయలు కూడా ఖర్చు పెట్టలేని నిరుపేదలకు అండగా ఉండేందుకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు వి.పి.గౌతమ్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 21,993 మంది లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రూ.237 కోట్ల రుణం మంజూరు చేయించామని, డబ్బు లేదనే కారణంతో ఎవరూ నిర్మాణ పనులు ఆపొద్దని సూచిస్తున్నామని తెలిపారు. మూసీ బాధితుల కోసం 15 వేల ఇళ్లు కేటాయించామని, ఆధార్ నంబరు ఆధారంగా నిధులు జమ చేసినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల డబ్బు ఖాతాలో జమకాని వారు వెంటనే బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాను అప్‌డేట్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

# 'Bihar Ka Tejashwi Pran': Mahagathbandhan Releases Manifesto for Bihar Assembly Polls 2025

RJD leader Tejashwi Yadav unveiled the INDIA bloc's election manifesto for the Bihar Assembly polls, titled 'Bihar Ka Tejashwi Pran'. Prior to the official release, Yadav made a key promise during a rally in Saran's Parsa, stating that "toddy will be exempt from the state's anti-liquor law in Bihar if the INDIA bloc is voted to power."Ahead of the Bihar Assembly elections, the Mahagathbandhan released its joint manifesto on Friday, naming it 'Bihar Ka Tejashwi Pran' (Tejashwi's Pledge for Bihar). The document emphasizes employment opportunities for the youth, dignity and safety for women, and various welfare measures aimed at providing relief to the common people.The alliance declared that the manifesto is not just a collection of election promises but a blueprint for rebuilding Bihar. It pledges to create a state free from unemployment, migration, and corruption.During the manifesto launch, several key alliance leaders shared the stage, including RJD's Tejashwi Yadav, Congress spokesperson Pawan Khera, Vikassheel Insaan Party's Mukesh Sahani, representatives from Left parties, and other partners of the Mahagathbandhan.Tejashwi Yadav emphasized the spirit behind the manifesto, saying, "This is not just our manifesto, it is the pledge of the people of Bihar. We will make this state free from unemployment, migration, and corruption."Mahagathbandhan's Vision for Bihar

With the release of 'Bihar Ka Tejashwi Pran', the Mahagathbandhan aims to present a vision of progress, inclusivity, and opportunity. The alliance seeks to position itself as a credible alternative in Bihar's political landscape, focusing on long-term development and social justice.Key



The Mahagathbandhan's 'Bihar Ka Tejashwi Pran' manifesto lays out several major policy commitments and welfare promises aimed at transforming Bihar's socio-economic landscape. Below are the significant takeaways from the document:

## Gaza Ceasefire Tested As Israel, Hamas Exchange Fire And Blame



Israeli Prime Minister Benjamin Netanyahu said Tuesday he has ordered the army to immediately carry out "powerful strikes" in Gaza, and Hamas responded by saying it would delay handing over the body of a hostage, putting new pressure on the tenuous US-brokered ceasefire.Associated Press reporters and witnesses heard tank fire and saw explosions in various parts of Gaza, including in Gaza City and Deir al-Balah. The order for the strikes came after an Israeli official said its forces were fired upon in southern Gaza and after Hamas handed over body parts on Monday that Israel said were the partial remains of a hostage recovered earlier in the war.Netanyahu called the return of these body parts a "clear violation" of the ceasefire agreement, which requires Hamas to return the remaining hostages in Gaza as soon as possible. Israel's Defence Minister Israel Katz said in a statement that Hamas would pay a "heavy price for attacking Israeli soldiers in Gaza and for violating the agreement on returning the deceased hostages."Israel notified the United States before launching the strikes on Tuesday, according to two US officials who spoke on condition of anonymity to discuss sensitive matters. An AP reporter in the central Gaza city of Deir al-Balah heard tanks firing from an area controlled by the Israeli army. And in Gaza City, two health officials reported strikes, including near the Shifa hospital.Earlier in the day, Israeli troops were shot at in the southern city of Rafah and returned fire, according to an Israeli military official who spoke on condition of anonymity because there hasn't been an official announcement yet. In a statement, Hamas denied involvement in the gunfire at Rafah and reiterated its commitment to the ceasefire."The violent strikes carried out by Israel across the Strip is a blatant violation of the ceasefire deal," said the group, calling on mediators and guarantors to immediately pressure Israel to stop its escalations against civilians and to abide by the ceasfire deal Vice President JD Vance expressed confidence that the ceasefire would hold. "That's doesn't mean there aren't going to be little skirmishes here and there," Vance told reporters on Capitol Hill. Fragile ceasefire holds so far despite tests The ceasefire that began on October 10 has largely held despite at least two previous flare-ups in violence. On October 19, Israel said two Israeli soldiers were killed by Hamas fire. Israel responded with a series of strikes that killed over 40 Palestinians, according to local health officials.And over the weekend, Israel carried out an airstrike against what it said were Islamic Jihad militants planning an attack, wounding several people. There are still 13 bodies of hostages in Gaza. Hamas said Tuesday it had recovered the body of a hostage, but after Israel announced the plans to strike Gaza, Hamas said in a statement it would delay the handover.

# India-Born Man in US Wrongfully Imprisoned 43 Years for Fake Murder Says "I'm Still a Detainee"



Subramanyam "Subu" Vedam's story is one of extraordinary endurance and deep injustice. The India-born Green Card holder, who moved to the United States as a nine-month-old infant, finally walked free on October 3 after spending 43 years in a Pennsylvania prison for a murder he did not commit.But his long-awaited freedom was short-lived. Within moments of his release, officers from the US Immigration and Customs Enforcement (ICE) detained him for deportation to India, a country he left as a baby and has never called home.ICE officials said Vedam's detention was based on a "legacy deportation order" from the 1980s, connected to a teenage drug conviction for possessing and intending to distribute LSD. That order had remained inactive while he served his life sentence for murder.Even after being cleared of the murder charge, the old drug conviction still stood, allowing ICE to enforce the decades-old deportation order. Vedam, now 64, is currently being held at the Moshannon Valley Processing Center in Pennsylvania with about 60 other detainees.Although he is able to communicate with his family more freely than before, the situation is still far from the life of freedom he imagined. Both of his parents passed away before they could see him released, leaving behind only his sister and nieces who are now fighting for his complete freedom.Vedam's family and legal team are trying to prevent his deportation to India. His niece, Zoe Miller-Vedam, told USA Today that after spending more than 40 years in prison, he would struggle to adapt to life outside, and deportation to India would make things even harder.ICE official Jason Koontz described Vedam as a "career criminal" with a criminal record from the 1980s. He said Vedam would remain in custody pending deportation while ICE followed "legal and due-process protocols."Vedam's lawyer, Ava Benach, has filed a motion to reopen his immigration case and a petition to pause the deportation while it is under review. "Subu has lived in the US since he was a nine-month-old infant when he and his family arrived as lawful permanent residents of the United States," Benach said. "He was still a lawful permanent resident, and his application for citizenship had been accepted, when he was arrested in 1982."The case that took away most of Vedam's life began in December 1980 when 19-year-old Thomas Kinser disappeared in Centre County, Pennsylvania. Nine months later, Kinser's body was found in a sinkhole with a gunshot wound to his head.Vedam, then a college student and former roommate of Kinser, was arrested in 1982. There was no murder weapon, no motive, and no eyewitness linking him to the crime. Despite this, prosecutors charged him with first-degree murder and claimed he used a .25-caliber pistol that was never found.He was convicted in 1983 and sentenced to life in prison without parole. After appeals, he was retried and convicted again in 1988. Vedam continued to maintain his innocence, insisting that the case against him was built on false evidence and assumptions.In 2022, a major breakthrough occurred when new documents surfaced that had been hidden by the prosecution. A legal team led by Professor Gopal Balachandran at Penn State's Dickinson Law discovered an FBI report and handwritten notes in the Centre County District Attorney's files.These records showed that the bullet wound in Kinser's skull was too small to have been caused by a .25-caliber bullet, directly contradicting the prosecution's entire argument. The FBI report and other documents had never been shared with the defense during the trial.In October 2025, a Centre County judge overturned Vedam's conviction, stating that if the evidence had been presented earlier, the jury's verdict might have been different. On October 2, 2025, the District Attorney's Office dismissed all charges, acknowledging that witnesses had died and too much time had passed.Vedam officially became the longest-serving wrongfully convicted person in Pennsylvania's history, and one of the longest in the United States.During his decades in prison, Vedam never gave up. He earned three degrees magna cum laude, including an MBA with a perfect GPA, which was the first in his prison's 150-year history. He also started literacy and charity programs that benefited other inmates and earned him recognition from education and community groups.Now, even after being declared innocent, Vedam faces another struggle for true freedom. "All we want is for him to be home with us and to be able to move forward in life," his niece told USA Today. His sister, Saraswathi Vedam, said, "This immigration issue is a remnant of Subu's original case. We have asked the immigration court to reopen it."Vedam's mother passed away in 2016 after visiting him weekly for 34 years. His father, Professor K. Vedam, a retired physicist, passed away in 2009.For now, Subramanyam "Subu" Vedam remains in ICE custody. He is free in one sense but still confined in another. His haunting words reflect his lifelong struggle: "I'm still a detainee."

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Captain America Star Chris Evans and Alba Baptista Welcome Their First Child, a Baby Girl



Hollywood star Chris Evans and his wife Alba Baptista have officially stepped into parenthood. The beloved Captain America actor and the Warrior Nun star have welcomed their first baby, as reported by TMZ. The couple's little one arrived on Saturday, marking a new chapter in their relationship.According to TMZ, Chris and Alba's first child was born in Massachusetts, USA. However, the couple has not yet issued any public statement. The report added that the baby's name and gender remain undisclosed, as the pair continues to maintain their trademark privacy. Representatives for both actors were unavailable for comment at the time of the report.

From Dating to a Private Wedding

Chris Evans and Alba Baptista tied the knot on September 9, 2023, in a quiet ceremony held in Cape Cod. The two had been dating for several years before making their relationship Instagram official just nine months before the wedding.Speculation about Alba's pregnancy began earlier this year when a Father's Day post sparked curiosity among fans. A fan account dedicated to the couple shared a tribute to both Chris and Alba's fathers. In response, Alba's father, Luiz Baptista, commented, "Many thanks dear Chris. Your turn is coming!" Fans quickly interpreted it as a hint that the couple was expecting their first baby soon.Following their wedding, Evans opened up about his desire to start a family. In an interview with Access Hollywood in November 2024, he shared his excitement about the idea of fatherhood. "I hope so," the actor said when asked about having children, adding, "The title of dad is an exciting one."

Career Updates for Chris and Alba

In 2025, Chris Evans appeared in Honey Don't!, Materialists, and most recently, Sacrifice. Fans are eagerly awaiting confirmation of his return in Marvel's Avengers: Doomsday, though no official announcement has been made.Alba Baptista, the Portuguese actor best known for Warrior Nun, starred in Borderline earlier this year. She will next be seen in Mother Mary and Voltron, continuing to build an impressive career in Hollywood.

# Bangalore Business Corridor PRR-1 Row Deepens as Farmers Petition Governor to Scrap Project

The Bengaluru Development Authority's Bangalore Business Corridor (Peripheral Ring Road-1) project has once again come under debate, with officials and farmers taking opposite stands.BBC SPV Chairman I.K. Ateeq said the project will help ease traffic congestion in North Bengaluru and assured that farmers giving up land will receive fair compensation. He said five options have been prepared for landowners, which include cash compensation, developed residential or commercial land, Transferable Development Rights (TDR), or Floor Area Ratio (FAR) benefits.As per the Land Acquisition and Rehabilitation Act, 2013, compensation will be twice the guideline value in urban areas and three times in rural areas. Ateeq said the alternatives like developed plots or TDR could be more beneficial than cash in the long run, as land value is likely to increase once the project is completed. Farmers who had requested 9,583 sq ft per acre in a 60:40 residential-commercial ratio will now receive 8,385 sq ft per acre in a 65:35 ratio as compensation.However, many farmers and site owners are opposing the plan. Members of the PRR Farmers and Site Owners Association have petitioned Governor Thaawarchand Gehlot to step in and cancel the project. They allege that the scheme has lost its legal standing since the BDA did not issue awards or take possession of land within five years of the original notification issued in June 2007.Association president Mavalipura B. Srinivas said the BDA is still following the old 1894 Land Acquisition Act while other government agencies like BMRCL and NHAI have adopted the 2013 Act, which provides better compensation and safeguards. He also pointed out that the project has not yet received key approvals such as a Detailed Project Report (DPR), Social Impact Assessment (SIA), or clearance from the National Green Tribunal (NGT).With farmers rejecting the compensation options and questioning the legality of the process, the project's future remains uncertain even as BDA officials plan to hold further discussions in November.Meanwhile, Bengaluru South MP Tejasvi Surya said the BJP supports the Peripheral Ring Road (PRR) project, calling it vital for the city's long-term mobility, but will continue opposing the proposed ?47,000-crore tunnel road. After meeting Deputy CM D.K. Shivakumar, Surya said, "We'll back PRR, but the Bengaluru tunnel road will not solve Bengaluru's traffic problem." He urged the government to drop the plan entirely and instead focus on improving public transport and expediting Metro and suburban rail projects. Surya called the discussion a "constructive bipartisan effort" to prioritise the city over politics.





# Droupadi Murmu Becomes First Indian President to Fly in Rafale from Key Operation Sindoor Base

President Droupadi Murmu made history as she took off from the Ambala Air Force Base in Haryana for a sortie in a Rafale fighter jet. The Ambala base holds immense significance for India's recent defense operations and strategic missions.Rafale jets from this base played a crucial role during Operation Sindoor, launched five months ago to avenge the Pahalgam terror attack. The operation showcased India's commitment to countering cross-border terrorism through precision strikes carried out by the Air Force.During the mission, Rafale aircraft had targeted terror camps across the border, sending out New Delhi's firm anti-terror message. The successful operation also demonstrated the advanced capabilities of India's newly inducted fighter jets.This marks President Murmu's second sortie in a fighter jet. As the Supreme Commander of India's Armed Forces, she earlier flew in a Sukhoi-30 MKI jet on April 8, 2023, from the Tezpur Air Force Station in Assam.That historic flight made her the third Indian President and the second woman head of state to experience a fighter jet sortie. Her participation reflects India's tradition of presidential engagement with the Armed Forces.Before Murmu, former Presidents APJ Abdul Kalam and Pratibha Patil had also flown in Sukhoi-30 MKI jets. Their flights took place at the Lohegaon Airbase near Pune, continuing a legacy of symbolic yet powerful gestures of military solidarity.Murmu's Rafale sortie continues this proud tradition, highlighting the close connection between the nation's top leadership and its defense establishment. It underlines the importance of understanding India's air defense readiness firsthand.This is the first time an Indian President has flown in a Rafale fighter jet, manufactured by the French aerospace company Dassault Aviation. The Rafales were formally inducted into the Indian Air Force's fleet in 2020.They form part of the elite 17 Squadron, known as the Golden Arrows, stationed at the Ambala Air Force Base. These aircraft are recognized for their superior speed, precision, and combat efficiency.President Murmu's flight in the Rafale not only symbolizes India's growing air power but also represents a milestone moment in the nation's defense history. It showcases the strength and modern capabilities of the Indian Air Force.









# సర్జరీ లేకుండానే సేఫ్! త్వరలోనే మైదానంలోకి శ్రేయస్ అయ్యర్!



భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆస్ట్రేలియాపై జరిగిన మూడో వన్డేలో అద్భుతమైన క్యాచ్ పట్టినప్పటికీ కిందపడటంతో అతని పక్కటెముకలకు తీవ్ర గాయం తగిలింది. ఆ గాయం వల్ల శ్రేయస్ అయ్యర్ తీవ్రమైన నొప్పితో బాధపడ్డాడు. గాయం ఎంత తీవ్రమైందంటే శ్రేయస్ అయ్యర్‌ను ఐసీయూలో కూడా ఉంచాల్సి వచ్చింది. అయితే శ్రేయస్ అయ్యర్‌కు సర్జరీ జరిగిందనే వార్తలు వచ్చాయి. కానీ బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు.పంచ్‌లైన్లు చాలు, పరుగులు కావాలి! 'మిస్టర్ 360' బ్యాట్ మౌనం వీడేదెప్పుడు?పంచ్‌లైన్లు చాలు, పరుగులు కావాలి! 'మిస్టర్ 360' బ్యాట్ మౌనం వీడేదెప్పుడు?భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా కీలక విషయాలు వెల్లడించారు. శ్రేయస్ అయ్యర్‌కు సర్జరీ జరగలేదని దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. "శ్రేయస్‌కు సర్జరీ జరగలేదు, కానీ అతను ఒక ప్రత్యేక ప్రక్రియ ద్వారా చికిత్స పొందాడు. అందుకే అతను ఇంత త్వరగా కోలుకోగలిగాడు" అని తెలిపారు. "శ్రేయస్ పరిస్థితి చాలా మెరుగ్గా ఉంది. వైద్యులు ఊహించిన దానికంటే అతని కోలుకునే వేగం చాలా వేగంగా ఉంది. అతను పూర్తిగా కోలుకోవడానికి సాధారణంగా 6 నుండి 8 వారాలు పట్టవచ్చు, కానీ అతను అంతకంటే ముందే కోలుకునే అవకాశం ఉంది." అని ఆయన వెల్లడించారు."వైద్యులు అతని పురోగతి పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. శ్రేయస్ తన సాధారణ దినచర్య పనులను ప్రారంభించాడు. అతని గాయం తీవ్రంగా ఉన్నప్పటికీ, అతను ఇప్పుడు కోలుకున్నాడు. ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అందుకే శ్రేయస్ అయ్యర్‌ను ఐసీయూ నుంచి సాధారణ గదికి మార్చారు." అని దేవజిత్ సైకియా తెలిపారు.శ్రేయస్ అయ్యర్‌కు ఆస్ట్రేలియా బ్యాటర్ అలెక్స్ కేరీ క్యాచ్ పట్టే క్రమంలో కిందపడినప్పుడు అతని ప్లీహం చిట్లిపోవడం వల్ల అంతర్గత రక్తస్రావం జరిగింది. ఈ పరిస్థితి ప్రాణాపాయానికి దారితీసేది. బీసీసీఐ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ రక్తస్రావాన్ని ఆపడానికి శస్త్రచికిత్స లేకుండా ఒక ప్రత్యేక వైద్య విధానం ఉపయోగించారు. ఈ ప్రక్రియను 'ఎంబోలైజేషన్ ' అని పిలుస్తారు. దీనిలో రక్తస్రావం జరుగుతున్న భాగానికి రక్తాన్ని చేరవేసే చిన్న రక్తనాళాలను మూసివేసి తద్వారా రక్తస్రావాన్ని తక్షణమే నియంత్రించారు. శ్రేయస్ ప్రస్తుతం ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు. శ్రేయస్ అయ్యర్ ఆరోగ్యంపై బీసీసీఐ వైద్య బృందం నిశితంగా పర్యవేక్షిస్తోంది.

# సెమీస్‌లో భారత్ గెలవాలంటే అలా చేయాలి: మాజీ క్రికెటర్

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగే సెమీఫైనల్లో భారత్ గెలవాలంటే స్మృతి మంధాన రాణించాలని మాజీ క్రికెటర్ అంజుమ్ చోప్రా అభిప్రాయపడింది. ఇదే టోర్నీలో ఆసీస్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో స్మృతి మంధాన అద్భుతంగా బ్యాటింగ్ చేసిందని, కానీ కీలకమైన సమయంలో అనవసర షాట్‌తో వికెట్ పారేసుకొని మూల్యం చెల్లించుకుందని గుర్తు చేసింది. మరోసారి అలాంటి తప్పిదం చేయకుండా జాగ్రత్తగా ఆడాలని సూచించింది.పాయింట్స్ టేబుల్ టాపర్‌గా నిలిచిన ఆసీస్‌తో గురువారం నవీముంబై వేదికగా జరగనున్న సెమీఫైనల్లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. లీగ్ దశలో ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపాలైంది. భారత్ నిర్దేశించిన 331 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆసీస్ చేధించింది. అంతేకాకుండా ఆసీస్ ఓటమెరుగని జట్టుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. దాంతో ఆసీస్‌ను భారత్ ఓడించడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ క్రమంలోనే ఓ ఛానెల్‌తో మాట్లాడిన అంజుమ్ చోప్రా.. స్మృతి మంధాన ఏ తప్పిదం చేయకుండా రాణిస్తే భారత్‌కు విజయవకాశాలు ఉంటాయని చెప్పింది. ఆస్ట్రేలియా రెండో ఛాన్స్ ఇవ్వదని, వచ్చిన అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ' ఆస్ట్రేలియాతో లీగ్ మ్యాచ్‌లో స్మృతి మంధాన అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. సెంచరీ చేసేలా కనిపించింది. కానీ అనవసర షాట్‌తో వికెట్ కోల్పోయింది. స్వీయ తప్పిదంతో వికెట్ సమర్పించుకుంది. సెమీఫైనల్లో మంధాన ఇలాంటి తప్పిదం చేయవద్దు.ప్రపంచకప్ టోర్నీకి ముందు ఆస్ట్రేలియాతో స్మృతి మంధాన ఆడిన ఇన్నింగ్స్‌లు అందరికీ గుర్తున్నాయి. ఆ స్థానానికి చేరుకోవడానికి ఆమె చాలా కష్టపడింది. కాబట్టి మంధాన ఆ ఫామ్ కొనసాగిస్తూ.. సెమీ ఫైనల్లో రాణిస్తుందనుకుంటున్నా.'అని అంజుమ్ చోప్రా పేర్కొంది.టీమిండియా మరో ఓపెనర్ ప్రతీక రావల్ బంగ్లాదేశ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడింది. సెమీఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది. ప్రతీకా రావల్ గైర్హాజరీతో మంధానపై మరింత బాధ్యత పెరిగింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. అదే జోరును ఫైనల్లో కొనసాగించి సెంచరీ సాధిస్తే టీమిండియాకు తిరుగుండదు. కానీ ఆస్ట్రేలియా వంటి పటిష్టమైన జట్టును ఓడించాలంటే సమష్టిగా రాణించాలి.

# గట్టిగా మాట్లాడుకుంటారు!, అఖండ 2 ట్రైలర్‌పై యంగ్ హీరో క్రేజీ కామెంట్స్!



సింహా, లెజెండ్, అఖండ.. ఇలా బాలకృష్ణ, బోయపాటి కాంబో అంటేనే బాక్సాఫీస్‌కు పూనకాలు వస్తాయని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు వీళ్లు నాలుగోసారి అఖండ 2: తాండవంతో వస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన బ్లాస్టింగ్ రోర్ టీజర్, అందులోని బాలయ్య మార్క్ డైలాగ్, సౌండ్ కంట్రోల్ లో పెట్టుకో.., సోషల్ మీడియాను షేక్ చేశాయి. ఫ్యాన్స్ అయితే ఫుల్ కిక్‌లో ఉన్నారు.అయితే, ఈ సినిమా క్రేజ్ కేవలం నందమూరి ఫ్యాన్స్‌కే పరిమితం కాలేదు. ఇప్పుడు ఇండస్ట్రీలోని యంగ్ హీరోల మధ్య కూడా అఖండ 2 గురించే హాట్ టాపిక్ నడుస్తోందట. ముఖ్యంగా, త్వరలో రాబోయే ట్రైలర్ కోసం వాళ్లు కూడా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారని ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఇది బాలయ్యకు ఉన్న లేటెస్ట్ జెనరేషనల్ ఫాలోయింగ్‌కు పెద్ద ప్రూఫ్.ఇండస్ట్రీ వర్గాల నుంచి వస్తున్న లీక్డ్ న్యూస్ ప్రకారం, అఖండ 2 టీమ్ నుంచి ట్రైలర్ రిలీజ్ అప్‌డేట్ ఇప్పటికే కొంతమంది యంగ్ హీరోలకు చేరిందట. ఆ అప్‌డేట్ తెలిసినప్పటి నుంచి, వాళ్ల వాట్సాప్ గ్రూపుల్లో ఇదే డిస్కషన్ నడుస్తోందని అంటున్నారు. ట్రైలర్ ఎలా ఉండబోతోంది బోయపాటి ఈసారి ఏం చూపించబోతున్నాడు? బాలయ్య లుక్స్ ఎలా ఉంటాయి? అనే దానిపై వాళ్లలో వాళ్లే డీప్ గా మాట్లాడుకుంటున్నారని కూడా టాక్.ఒక యంగ్ హీరో అయితే, తుపాకీ టీమ్‌తో మాట్లాడుతూ, ట్రైలర్ రాగానే చూస్తారుగా.. అప్పుడు ఇండస్ట్రీలో చాలా గట్టిగా మాట్లాడుకుంటారు!, అని చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పారు. దీన్నిబట్టి ట్రైలర్ కట్ ఏ రేంజ్‌లో ఉండబోతోందో ఊహించుకోవచ్చు. బోయపాటి ఈసారి ట్రైలర్‌తోనే సినిమాపై అంచనాలను హై లెవల్‌కు తీసుకెళ్లే ప్లాన్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది.సాధారణంగా ఒక సీనియర్ హీరో సినిమా గురించి యంగ్ జనరేషన్ హీరోలు ఇంతలా డిస్కస్ చేసుకోవడం చాలా అరుదు. ఇది బాలకృష్ణ స్టామినాను, బోయపాటి మార్క్ మాస్ యాక్షన్‌కు ఉన్న క్రేజ్‌ను మరోసారి చూపిస్తోంది. సీనియర్ హీరో అయినా, ఇప్పటికీ యూత్‌ను, మాస్‌ను అంతలా ఎట్రాక్ట్ చేయగలగడం బాలయ్య స్పెషాలిటీ. ఏదేమైనా, అఖండ 2 ట్రైలర్ రిలీజ్ కోసం కేవలం ఫ్యాన్స్ మాత్రమే కాదు, ఇండస్ట్రీలోని యంగ్ హీరోలు కూడా గట్టిగానే ఎదురుచూస్తున్నారు. ఆ ట్రైలర్ వచ్చాక, ఆ యంగ్ హీరో చెప్పినట్లు నిజంగానే, గట్టిగా మాట్లాడుకునే, రేంజ్‌లో ఉంటుందో లేదో చూడాలి.

# అందాలతో ఆకట్టుకుంటున్న మృణాల్ ఠాకూర్!



సౌత్ నుంచి నార్త్ వరకు చాలామంది హీరోయిన్స్ సోషల్ మీడియాను వేదికగా చేసుకొని.. పలు రకాల ఫోటోలు షేర్ చేస్తూ.. ఫాలోవర్స్ లో పెంచుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా గ్లామర్ ఫోటోలు మాత్రమే కాకుండా సినిమాలకు సంబంధించి, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు అంశాలను షేర్ చేస్తూ నిత్యం అభిమానులకు టచ్ లో ఉంటున్నారు. ఇకపోతే అలా కొన్ని విషయాలను అభిమానులతో పంచుకుంటూ ఇటు గ్లామర్ తో ఆకట్టుకుంటున్న హీరోయిన్స్ లలో మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. ఈమధ్య సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటున్న ఈమె.. తాజాగా చీర కట్టులో కనిపించి సాంప్రదాయంగా అభిమానులను అలరించింది.గోల్డెన్ కలర్ ప్లేన్ టస్సర్ సిల్క్.. హెవీ అన్కట్ బార్డర్ కలిగిన చీర ధరించిన ఈమె దీనికి ఆపోజిట్ హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన బ్లౌజ్ ధరించింది. అలాగే గ్రీన్ కలర్ స్టోన్స్ తో అందంగా డిజైన్ చేసిన చౌకర్ ను ధరించి జుట్టును అలా గాలికి వదిలేసి తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసింది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవ్వడమే కాకుండా పలు రకాల లవ్, ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఇంస్టాగ్రామ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఇదిలా ఉండగా ఈమె ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం అడవి శేషు హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్గా అవకాశాన్ని దక్కించుకుంది.. నిజానికి ఈ పాత్రలో శృతిహాసన్ ఎంపికైంది. కొంత భాగం షూటింగ్ కూడా కంప్లీట్ చేశారు. కానీ శృతిహాసన్ కి చిత్ర బృందంతో విభేదాలు ఏర్పడ్డాయని.. అందుకే ఆమె తప్పుకోవడం తో ఆమె స్థానంలో మృణాల్ ను తీసుకున్నారు అంటూ వార్తలు వచ్చాయి. అయితే ఈ విషయంపై అడవి శేషు స్పందిస్తూ.. శృతిహాసన్ బిజీ షెడ్యూల్ వల్ల ఈ సినిమాకు ఎక్కువ రోజులు కేటాయించలేకపోతు ఇబ్బంది పడుతున్నారు అందుకే ఆమె తప్పుకోవడం తోనే మృణాల్ ను తీసుకున్నామని ఆయన క్లారిటీ కూడా ఇచ్చారు.ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది మృణాల్ ఠాకూర్. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఈ సినిమా మృణాల్ కి ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి. మృణాల్ తెలుగు చిత్రాల విషయానికొస్తే.. సీతారామం సినిమాతో మొదటిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాతో ఊహించని విజయాన్ని అందుకుంది. అలాగే 'హాయ్ నాన్న' అంటూ నాని సరసన నటించి ఇందులోని తన పాత్రతో అభిమానులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ది ఫ్యామిలీ స్టార్ అంటూ విజయ్ దేవరకొండతో సినిమా చేసింది కానీ ఈ సినిమా పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు. దాంతో హ్యాట్రిక్ హిట్టు అందుకోకుండానే డిజాస్టర్ చవి చూసింది ఈ ముద్దుగుమ్మ. మరి ఇప్పుడు డెకాయిట్ సినిమా ఈమెకు ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి.

# భాగ్యానికి లక్ కలిసి రావాలంటే..?

బాలీవుడ్ నుంచి మాస్ మహారాజ్ రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. మిస్టర్ బచ్చన్ టైం లో అమ్మడు ఆడియన్స్ ని బాగానే ఎట్రాక్ట్ చేసింది. ఆమె లుక్స్, ప్రమోషన్స్ లో యాక్టివ్ నెస్ అన్నీ నచ్చేశాయి. ఐతే మిస్టర్ బచ్చన్ రిజల్ట్ మాత్రం డిజప్పాయింట్ చేసింది. ఇక ఆ నెక్స్ట్ వచ్చిన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ అయినా కెరీర్ కి పుష్ ఇస్తుంది అనుకుంటే అది కూడా మిస్ ఫైర్ అయ్యింది. సినిమాలో ఆమె హీరోయిన్ కాదు ఒక చిన్న రోల్ చేసింది అనిపించేలా షాక్ ఇచ్చింది.ఇక భాగ్య శ్రీ లేటెస్ట్ సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాను మహేష్ బాబు పి డైరెక్ట్ చేశాడు. సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించింది. రామ్ తో లవ్ స్టోరీ అంటే హీరోయిన్స్ కి మంచి బూస్టింగ్ ఇస్తుంది. రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా అదిరిపోయింది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా టీజర్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించారు.సినిమాలో భాగ్య శ్రీకి మంచి రోల్ దక్కినట్టు అనిపిస్తుంది. ఈ సినిమాతో భాగ్య శ్రీకి లక్ కలిసి రావాల్సిందే. ఎందుకంటే మొదటి రెండు సినిమాలు కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. కానీ ఈ సినిమా బజ్ చూస్తుంటే భాగ్యానికి ఫస్ట్ సూపర్ హిట్ పడేలా ఉంది. భాగ్య శ్రీ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా సక్సెస్ అయితేనే తెలుగులో ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంటుంది.ఐతే రిజల్ట్ తో పని లేకుండా అవకాశాలు వస్తాయి. కానీ ఏదో ఒక సినిమాతో అమ్మడు ప్రూవ్ చేసుకోవాలి. అలాంటి సినిమానే ఆంధ్రా కింగ్ తాలూకా అంటున్నారు. రామ్, భాగ్య శ్రీ ఈ జోడీ చూసి మళ్లీ మళ్లీ చూడాలి అనిపించేలా ఈ జంట కెమిస్ట్రీ ఉంటుందట. మరి భాగ్య శ్రీ ఈ సినిమాతో నిజంగానే హిట్ కొడుతుందా లేదా అన్నది చూడాలి. నవంబర్ నెల ఆఖరున రిలీజ్ అవుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాకు అన్నీ పాజిటివ్ అంశాలే ఉన్నాయి. సినిమా నుంచి వచ్చిన సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. కచ్చితంగా ఆంధ్రా కింగ్ తాలూకా తో భాగ్య శ్రీ హిట్ బోణి తెరిస్తే అమ్మడికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు.ఆంధ్రా కింగ్ తాలూకతో పాటు దుల్కర్ సల్మాన్, రానా నటిస్తున్న కాంత సినిమాలో ఛాన్స్ అందుకుంది భాగ్య శ్రీ. అంతేకాదు అఖిల్ అక్కినేని లెనిన్ లో కూడా శ్రీలీల ప్లేస్ లో భాగ్య శ్రీ నటిస్తుందని టాక్.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM